

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2028 | సంచిక : 297 | శుక్రవారం 06 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి

రేవంత్ సర్కారుకు కవిత నెల రోజుల డెడ్‌లైన్

- అయ్యప్ప సొసైటీ అక్రమ కట్టడాలపై సర్వేకు కవిత డిమాండ్
- కాంగ్రెస్ వచ్చాక 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపణ
- సీఎం సోదరులే డబ్బులు దండుకుంటున్నారని వ్యాఖ్య



హైదరాబాద్ హైదరాబాద్‌లోని ఖానామెట్ అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని టీఆర్ఎస్

2లో

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

రాహుల్‌కు అమిత్ షా సవాల్!

- పార్లమెంటులో చర్చకు రావాలని రాహుల్‌కు అమిత్ షా సవాల్
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక సమావేశాలకు సిద్ధమని ప్రకటన
- ఎస్ఐఆర్ జరగక ముందు కూడా ఎన్నికల్లో ఓడిపోయారంటూ విమర్శ
- పార్లమెంటును అడ్డుకుంటున్నారని కాంగ్రెస్‌పై ఆరోపణ
- రాహుల్ విదేశీ పర్యటనల వివరాలు వెల్లడించాలని డిమాండ్



ప్రధాని నరేంద్ర మోదీతో చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సవాల్

2లో

మురసు తుఫాను నష్టం అంచనాలు

త్వరగా సిద్ధం చేయండి

- రెండు, మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలి..
- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
- వరద ప్రభావిత ప్రాంతాలపై సమీక్ష..
- చికిత్స పొందుతున్న రెస్క్యూ సిబ్బందికి పరామర్శ



సత్తుపల్లి, మురసు తుఫాను ప్రభావంతో ఖమ్మం, భద్రాద్రి

2లో

‘ఆర్ఆర్ ట్యాక్స్’ నిజమే అయితే

చర్యలేవి?

మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న



- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్
- విమర్శలు చేస్తున్న కేంద్రం చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్న
- బీజేపీ-కాంగ్రెస్ మధ్య అవగాహన ఉందని ఆరోపణ

2లో

తెలంగాణ రాజకీయాల్లో ‘ఆర్ఆర్ ట్యాక్స్’ వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడి గినా ‘ఆర్ఆర్ ట్యాక్స్’ వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలోఈవిషయంఅందరికీతెలిసినప్పుడుకేంద్రంలోనిబీజేపీపెద్దలకుతెలియదాఅని నిలదీశారు.

గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు..

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు!

- ప్రతి ప్రతినిధికి ప్రత్యేక లైజనింగ్ అధికారి..
- విమానాశ్రయంలోనే రిజిస్ట్రేషన్, పాస్‌ల జారీ
- వాతావరణ మార్పులు, విద్య, పర్యాటక రంగాలపై ప్రత్యేక చర్చలు..
- నవంబర్ 15లోగా పూర్తి ప్రణాళిక

2లో



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్2026కు ఏర్పాట్లు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరగనున్న ఈ సదస్సు ఏర్పాట్లపై గురువారం సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మిట్‌కు హాజరయ్యే జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ప్రతిష్టను మరింత పెంచేలా సదస్సు నిర్వహణ ఉండాలని స్పష్టం చేశారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. ప్రతినిధులు విమానాశ్రయానికి చేరుకున్న వెంటనే రిజిస్ట్రేషన్, పాస్‌ల జారీ ప్రక్రియను పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమ్మిట్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ముందుగానే వారికి అందించాలని చెప్పారు. ప్రముఖులు, వివిధ రంగాల ప్రతినిధులు వేదిక వద్దకు చేరుకున్నప్పటి నుంచి తిరిగి వెళ్లే వరకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారితోపాటు భద్రతా అధికారిని నియమించాలని, పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సూచించారు. పెట్టుబడి ఒప్పందాలు చేసుకునేందుకు, పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక ఆహ్వానాలు పంపాలని తెలిపారు.

రాష్ట్రంలో వీబీజీరామ్‌జీ

అమలు భేష్

2026-27 కి.. రూ.3,825.3 కోట్లు కేటాయింపు

మంత్రి సీతక్కకు లేఖరాసిన కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్



తెలంగాణలో వీబీజీరామ్‌జీ పథకం అమలు తీరును కేంద్ర గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రశంసించారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్కకు ఆయన గురువారం లేఖ రాశారు. వీబీజీరామ్‌జీ అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేసిన పలు సూచనలపై స్పందిస్తూ ఆయన ఈ లేఖ రాశారు. వీబీజీరామ్‌జీ పథకం కింద తెలంగాణలో ఇప్పటివరకు 1.83 కోట్ల పనిదినాలు కల్పించారని, రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పనులు చేపట్టడాన్ని కేంద్ర మంత్రి అభినందించారు. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడంతోపాటు చట్టంలోని నిబంధనలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి రూ.3,825.3 కోట్ల

పామాయిల్ రైతుల ప్రయోజనమే లక్ష్యం

కేంద్రం దిగుమతి సుంకాన్ని 44శాతానికి పెంచాలి: తుమ్మల

దేశీయ ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాలను పరిరక్షించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. విదేశాల నుంచి చౌకగా దిగుమతి అవుతున్న క్రూడ్ పామాయిల్ వల్ల ఇక్కడి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని, గతంలో 44శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని తిరిగి ఆ స్థాయికి పెంచాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని మరోసారి కోరారు. ఆయిల్ పామ్ దిగుమతి సుంకాలపై తెలంగాణ ప్రభుత్వం వ్యక్తం చేసిన ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఇటీవల లేఖ ద్వారా హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. క్రూడ్ పామాయిల్ దిగుమతి సుంకాన్ని కేంద్రం క్రమంగా తగ్గిస్తూ వచ్చిందని, ఈ ఏడాది సెప్టెంబరులో దానిని 11శాతానికి పడిపోయేలా చేసిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీతో పాటు పలువురు కేంద్ర మంత్రులకు పలుమార్లు లేఖలు రాసి, స్వయంగా కలిసి రైతుల ఇబ్బందిని వివరించినట్లు గురువారం ఒక ప్రకటనలో ఆయన తెలిపారు.

తెలంగాణలో జల సంరక్షణ

మహాయజ్ఞం!



ఎల్‌నినో ప్రభావంతో ఎదురయ్యే సవా ళ్లను అవకాశంగా మలుచుకుని జల వనరులను పరిరక్షించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో పెద్దఎత్తున ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భారీ కార్యాచరణకు సిద్ధమవుతోంది. వచ్చే ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ఆరు నెలలపాటు రాష్ట్రంలోని ప్రతి గ్రామాన్ని భాగస్వామ్యం

- ఆరు నెలలపాటు భారీ కార్యాచరణ..
- జనవరి నుంచి జూన్ వరకు ప్రత్యేక మిషన్!
- తెలంగాణలో జల యజ్ఞం.. ఆరు నెలల మెగా ప్లాన్!..

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి..



రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకలు నిర్వహించాలని తెలంగాణ మంత్రిమండలి నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 2.25 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో.. ఆయా ఇళ్లలో ‘మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి’ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో లబ్ధిదారులతో కలిసి ఈ వేడుకల్లో పాల్గొననున్నారు.

కొడంగల్‌లో సీఎం పర్యటన.. రైతు సభ

నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొడంగల్

- నవంబర్ 19న సిద్దిపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు.. ఫైర్ సర్వీసెస్ చట్ట సవరణకు ఆమోదం
- సర్వే నోటీసులపై అప్పీల్ గడువు 60 నుంచి 30 రోజులకు కుదింపు
- కొత్త కోర్టులకు 136 పోస్టుల మంజూరుకు కేబినెట్ నిర్ణయం..
- జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై మౌనం
- ఇళ్ల స్థలాలపై చర్చించకపోవడంపై టీడబ్ల్యూజేఎఫ్ అసంతృప్తి

2లో

చంద్రబాబుపై కేసులు.. సీబీఐ విచారణ పిల్‌పై హైకోర్టులో వాడివేడి వాదనలు



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై గతంలో సీఐడీ నమోదు చేసిన కేసులను కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై హైకోర్టులో విచారణ జరిగింది. నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా విచారణ జరిపించాలన్న ఈ పిల్‌పై గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ నేతృత్వంలోని ధర్మాసనం, తదుపరి విచారణను నవంబర్ 10వ తేదీకి వాయిదా వేసింది. 2024లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత కొట్టి బాలగంగాధర తిలక్ ఈ పిల్ దాఖలు చేశారు. రాష్ట్రంలో అధికార మార్పిడి కారణంగా చంద్రబాబుపై నమోదైన కేసుల దర్యాప్తు నీరుగారిపోయే ప్రమాదం ఉందని, వాటిని పూర్తిగా మూసివేసే అవకాశం ఉందని పిటిషనర్ తన పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పిల్ విచారణలో ఉండగానే పలు కేసులను

- సీఎం చంద్రబాబుపై సీఐడీ కేసుల బదిలీ పిల్‌పై విచారణ
- కేసులను సీబీఐకి అప్పగించాలని ఏ పిటిషనర్ అభ్యర్థన
- కేసుల్లో ఆధారాలు లేవని, ఇప్పటికే మూసివేశామని ప్రభుత్వ వాదన
- వాదనల అనంతరం విచారణను నవంబర్ 10కి వాయిదా వేసిన హైకోర్టు

2లో

గ్లోబల్ సమ్మిట్‌కు ఏర్పాట్లు..

నవంబర్ 15లోగా పూర్తి ప్రణాళిక.. సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన పూర్తిస్థాయి కార్యాచరణ ప్రణాళికను నవంబర్ 15వ తేదీలోగా సిద్ధం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. గత ఏడాది నిర్వహించిన తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌తో పోలిస్తే ఈసారి మరింత విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. గతంలో ఒక ఎగ్జిబిషన్ హాల్ ఉండగా.. ఈసారి ఆరు ప్రదర్శనశాలలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ కార్యక్రమాలను రూపొందించినట్లు వెల్లడించారు.సమ్మిట్‌లో భాగంగా రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్ నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు వివరించారు. వేదిక, వివిధ హాళ్లు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, సమావేశాల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షలో చర్చించారు.

రక్షా ఎక్స్‌పోలో ఆధునిక సాంకేతికత ప్రదర్శన..

రక్షా ఎక్స్‌పోలో రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్షం, సైబర్ భద్రత రంగాలకు చెందిన ఆధునిక పరికరాలు, డ్రోన్లు, రోబోటిక్స్‌ను ప్రదర్శించనున్నారు. వైమానిక విన్యాసాలు నిర్వహించేలా కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రదర్శనలో పాల్గొనాల్సిందిగా 575 సంస్థలను ఆహ్వానించగా.. ఇప్పటివరకు 49 సంస్థలు ఆసక్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు.యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాలకు ప్రాధాన్యమిస్తూ ఇండియా జాయ్2026ను నిర్వహించనున్నారు. స్టార్టప్‌ల కోసం ప్రత్యేక పెవిలియన్ ఏర్పాటు చేసి 136 స్టార్టప్‌ల ఆవిష్కరణలను ప్రదర్శించేలా ప్రణాళిక రూపొందించారు. తెలంగాణ ఇన్నోవేషన్ స్టార్టప్ ఛాలెంజ్‌లో భాగంగా వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ప్రభుత్వ భూముల పరిరక్షణ, ప్రజా మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలకు సాంకేతిక పరిష్కారాలను ఆహ్వానిస్తున్నారు. ఇందుకోసం నవంబర్ 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఫార్మా, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి 60 కంపెనీల ప్రదర్శనకు ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాల పెవిలియన్‌లో ఆధునిక సాగు పద్ధతులు, వ్యవసాయ డ్రోన్లు, పాడి, మత్స్య, ఆహార శుద్ధి పరిశ్రమలకు ప్రాధాన్యం కల్పించనున్నారు.

తెలంగాణ చరిత్ర, సంస్కృతికి ప్రత్యేక పెవిలియన్..

తెలంగాణ చరిత్ర, సంస్కృతి, చేనేత, బతుకమ్మ, కాకతీయుల శిల్పకళతోపాటు రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలను ప్రతిబింబించేలా ప్రత్యేక తెలంగాణ పెవిలియన్‌ను ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర ప్రత్యేకతలను ప్రపంచానికి పరిచయం చేసేలా గ్లోబల్ సమ్మిట్‌లో పర్యాటక రంగానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ ప్రతినిధులను ఆకట్టుకునేలా ప్రదర్శించాలని ఆదేశించారు.విద్య, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ఎడ్యుకేషన్ ఎక్స్‌పో నిర్వహించనున్నారు. 'నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ వరకు' తెలంగాణ విద్యారంగంలోని వివిధ అంశాలు, విద్యావ్యవస్థలో వస్తున్న మార్పులు ప్రతిబింబించేలా సమ్మిట్‌లో చర్చలు జరగాలని సీఎం సూచించారు. మూడు రోజుల పాటు నాలుగు ప్రధాన హాళ్లలో 52 రంగాలవారీ సమావేశాలు నిర్వహించేలా ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు.

25 ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లు.. 3,500 ఆహ్వానాలు..

సమ్మిట్ నిర్వహణ కోసం 25 రంగాలవారీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లను ఏర్పాటు చేశారు. దాదాపు 3,500 ఆహ్వానాలను పంపించారు. అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, వసతి, ప్రొటోకాల్, భద్రత, ప్రదర్శనల నిర్వహణ కోసం పది అధికారుల కమిటీలను ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డి. శ్రీధర్‌బాబు, గడ్డం వివేక్ సభ్యులుగా ఉన్న మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాట్ల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సీఎం సూచించారు.

ఎల్‌నినో సవాళ్లపై క్లైమేట్ కాంక్లేవ్.. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే వాతావరణ మార్పులు, కరువు పరిస్థితులను ఎదుర్కొనే అంశంపై డిసెంబర్ 8న ప్రత్యేకంగా తెలంగాణ క్లైమేట్ కాంక్లేవ్ నిర్వహించనున్నారు. ఈ సదస్సులో దాదాపు 200 మంది శాస్త్రవేత్తలు, రైతులు, వివిధ రంగాల నిపుణులు పాల్గొననున్నారు. కరువును తట్టుకునే వ్యవసాయం, పశు సంరక్షణ, తాగునీటి భద్రత, అధిక ఉష్ణోగ్రతల నుంచి రక్షణ, అడవులు, జీవవైవిధ్య పరిరక్షణ, వ్యర్థాలను సంపదగా మార్చడం వంటి ఐదు ప్రధాన అంశాలపై చర్చించనున్నారు.

తెలంగాణలో జల సంరక్షణ మహాయజ్ఞం!

చేస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించింది. చెరువులు, కుంటలు, వాగులు, కాలువల పునరుద్ధరణతోపాటు భూగర్భ జలాల పెంపునకు ఈ కార్యక్రమంలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. వ్యవసాయ కూలీలకు విస్తృతంగా పనులు కల్పించేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు.రాష్ట్ర సచివాలయంలో గురువారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ వివరాలు వెల్లడించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు సంయుక్తంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వచ్చే వర్షాకాలం ప్రారంభానికి ముందే జల వనరులను బలోపేతం చేయడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఎల్‌నినో పరిస్థితుల కారణంగా నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశాలున్న నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితిని గ్రామాల్లో శాశ్వత నీటి వనరుల అభివృద్ధికి అవకాశంగా మలుచుకోవాలని సూచించారు. ఇప్పటికే ఉన్న సాగునీటి వ్యవస్థలను పటిష్ఠం చేయడం, భూగర్భ జలమట్టాలను పెంచడం, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడం లక్ష్యాలుగా ఉండాలని స్పష్టం చేశారు.

355 రకాల పనుల గుర్తింపు.. ఈ కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ఇప్పటికే 355 రకాల అంశాలతో సమగ్ర జాబితా సిద్ధం చేసినట్లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. ఐదు నుంచి ఆరు నెలల వ్యవధిలో గ్రామస్థాయిలో చేపట్టగల వివిధ పనులను ఇందులో చేర్చారు. స్పష్టమైన లక్ష్యాలు, తగిన ఆర్థిక కేటాయింపులు, సమర్థవంతమైన అమలు విధానంతో ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రధానంగా వినియోగించుకోనున్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 60:40 నిధుల వాటా విధానానికి అవసరమైన చోట రాష్ట్ర ప్రభుత్వం అదనపు నిధులు సమకూర్చనుంది. కార్యక్రమం అమలుకు ఎంతమేర నిధులు అవసరమైనా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు.

చెరువులు, సంప్రదాయ జలవనరుల పునరుద్ధరణకు ప్రాధాన్యం..

ఇప్పటికే ఉన్న నీటి వనరులను పునరుద్ధరించడం, వాటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడం ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా ఉండనుంది. చిన్న నీటిపారుదల చెరువులు, గ్రామ కుంటల్లో పూడిక తొలగింపు, పంట కాలువలు, ఫీడర్ ఛానళ్ల పునరుద్ధరణ, సాగునీటి కాలువల మరమ్మతులు చేపట్టనున్నారు. సంప్రదాయ నీటి సంరక్షణ నిర్మాణాలను కూడా తిరిగి వినియోగంలోకి తీసుకురానున్నారు.దెబ్బతిన్న తూముల మరమ్మతులు, చెరువుల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించడం, కాలువల్లో గుర్రపు డెక్క, ఇతర కలుపు మొక్కలు, పొదలను తొలగించడం, చెరువుల కట్టలు, ఇతర మౌలిక సదుపాయాలను బాగుచేయడం వంటి పనులూ చేపట్టనున్నారు. తద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, సాగునీటి అవసరాలకు మరింతగా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి శాఖలు సమన్వయంతో పొలాలకు నీరు చేరేలా ఫీల్డ్ ఛానళ్ల నిర్మాణం చేపట్టాలని సమావేశంలో చర్చించారు. దీనివల్ల ప్రస్తుతం ఉన్న సాగునీటి వ్యవస్థల పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకోవడంతోపాటు వ్యవసాయ ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు చర్యలు.. చిన్న నదులు, వాగులు, స్థానిక నీటి ప్రవాహ మార్గాలపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణం చేపట్టే అంశాన్ని కూడా సమావేశంలో చర్చించారు. వర్షపు నీరు వృథాగా ప్రవహించకుండా అడ్డుకోవడం, భూగర్భ జలాల రీఛార్జ్‌కు తోడ్పడటం, స్థానికంగా నీటి లభ్యతను పెంచడం వీటి ప్రధాన ఉద్దేశమని వివరించారు.రాజస్థాన్, మహారాష్ట్ర రాష్ట్రాల్లో అమలు చేసిన విజయవంతమైన భూగర్భ జలాల పెంపు కార్యక్రమాలను అధ్యయనం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అక్కడ అనుసరించిన పద్ధతుల్లో తెలంగాణకు అనువైన వాటిని గుర్తించి అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఈ అంశంపై త్వరలో జిల్లా స్థాయి భూగర్భ జలాల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, ప్రస్తుత పరిస్థితి, కొనసాగుతున్న చర్యలు, భవిష్యత్తు అవసరాలపై సమీక్షించనున్నారు.

సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, నీటిపారుదల శాఖ ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, నీటిపారుదల శాఖ కార్యదర్శి ఈ.శ్రీధర్, పంచాయతీరాజ్ కమిషనర్ డి.దివ్య, నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ (జనరల్) ఓ.వి.రమేష్‌బాబు, మిషన్ భగీరథ ఈఎన్‌సీ జి.కృపాకర్‌రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో భాగస్వామ్య భావన పెంపొందించేలా ఈ కార్యక్రమానికి ఆకర్షణీయమైన పేరు సూచించాలని మంత్రి అధికారులను కోరారు. నీటిపారుదల, గ్రామీణాభివృద్ధి, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి..

నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. నవంబర్ 9న అక్కడ భారీ రైతు బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సభలో ముఖ్యమంత్రితో పాటు మంత్రులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు పాల్గొంటారు.

నవంబర్ 19న ఇందిరమ్మ చీరల పంపిణీ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న సిద్దిపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. అదే రోజు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించే 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకాన్ని కూడా ప్రారంభించనున్నారు. ఈ పథకం అమలుకు నవంబర్ 20 నుంచి 30వ తేదీ వరకు గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఇందిరమ్మ కమిటీలు ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబం నుంచి దరఖాస్తులు సేకరిస్తాయి. వాటిని తహసీల్దార్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్వీకరిస్తారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా వర్తించేలా ఈ పథకాన్ని అమలు చేయాలని మంత్రిమండలి నిర్ణయించింది.

ఎస్సీ, ఎస్టీలకు వేర్వేరు కమిషన్లు.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఉమ్మడి ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రద్దు చేసి.. రెండు వర్గాలకు వేర్వేరుగా కమిషన్లు ఏర్పాటు చేయాలని కేబినెట్ తీర్మానించింది. ఇందుకు సంబంధించి తెలంగాణ స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కాస్ట్స్ అండ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ చట్టం2003ను రద్దు చేసేందుకు ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి కమిషన్‌లో ఒక చైర్మన్, ఐదుగురు సభ్యులు ఉంటారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల నుంచి వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

ఫైర్ సర్వీసెస్ చట్ట సవరణకు ఆమోదం

తెలంగాణ ఫైర్ సర్వీసెస్ చట్టం1999 సవరణకు సంబంధించిన ఆర్డినెన్స్ జారీకి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అగ్ని ప్రమాదాల నివారణ, ప్రమాదాలకు గల కారణాలను గుర్తించడం, వాటిపై వేగంగా స్పందించడం వంటి అంశాలకు ఈ సవరణలో ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌ల యజమానులు తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలతో పాటు అగ్నిమాపక శాఖ చేపట్టాల్సిన చర్యలను కూడా ఇందులో పొందుపరచనున్నారు.

సర్వే అప్పీల్ గడువు 30 రోజులకు కుదింపు

తెలంగాణ సర్వే, సరిహద్దుల చట్టం1923లోని సెక్షన్ 12(ఏ) సవరణ ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సర్వే, సరిహద్దులకు సంబంధించి జారీ చేసే నోటీసులపై అప్పీల్ చేసుకునేందుకు ప్రస్తుతం ఉన్న 60 రోజుల గడువును 30 రోజులకు తగ్గించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన చట్ట సవరణ ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది.

కోర్టులకు 136 పోస్టులు రాష్ట్రంలోని పలు న్యాయస్థానాలకు మొత్తం 136 పోస్టులు మంజూరు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో కొత్తగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కమ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి కోర్టు కోసం 56 పోస్టులు మంజూరు చేయనున్నారు. అలాగే సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్, మహబూబాబాద్ జిల్లా కేంద్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని నాలుగు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టుల్లో వివిధ విభాగాలకు మరో 80 పోస్టులు మంజూరు చేయనున్నారు. దీంతో ఆయా న్యాయస్థానాలకు మొత్తం 136 పోస్టుల భర్తీకి మార్గం సుగమం కానుంది. కేబినెట్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి మీడియాకు వెల్లడించారు.

జర్నలిస్టులకు మళ్లీ నిరాశే.. కాగా, కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యపై ఎలాంటి చర్చ జరగకపోవడంపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందని, ఎన్నికల మేనిఫెస్టోలోనూ ఐదు ప్రధాన హామీలను పొందుపరిచిందని గుర్తుచేశారు. అయినప్పటికీ వాటి అమలులో ఆశించిన పురోగతి లేదని విమర్శించారు.

చంద్రబాబుపై కేసులు.. సీబీఐ విచారణ పిల్‌పై హైకోర్టులో వాడివేడి వాదనలు

"వాస్తవ దోషాలు"గా పరిగణించి సీఐడీ మూసివేయడాన్ని పిటిషనర్ సవాలు చేశారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీలకు చెందిన అసైన్డ్ భూముల బదలాయింపు, ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ టెండర్లలో అవకతవకలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటు, ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణ, ఎక్సైజ్ పాలసీ నిర్ణయాలు, ఉచిత ఇసుక విధానం రూపకల్పన వంటి కీలకమైన కేసుల దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరారు. దర్యాప్తు సమయంలో స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను సంబంధిత వ్యక్తులకు తిరిగి ఇవ్వకుండా విజయవాడ ఏసీబీ కోర్టును ఆదేశించాలని కోరుతూ ఒక మధ్యంతర పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు.పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది రంజిత్ వాదనలు వినిపిస్తూ, ఈ కేసుల్లో ఫిర్యాదుదారులుగా ఉన్నది ప్రభుత్వ అధికారులేనని, ప్రస్తుతం చంద్రబాబు అధికారంలో ఉండటంతో వారు కేసుల మూసివేత నివేదికలను సవాలు చేయడానికి ముందుకు రావడం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో కేసులపై స్వతంత్ర దర్యాప్తు జరిగేలా చూడాలని కోర్టు జోక్యాన్ని కోరడం తప్ప పిటిషనర్‌కు మరో మార్గం లేదని ఆయన వాదించారు. కేసు స్టేటస్ చార్ట్ ప్రకారం, ఇప్పటికే పలు కేసుల్లో సీఐడీ క్లోజర్ రిపోర్టులు దాఖలు చేయగా, వాటిని కోర్టులు ఆమోదించాయని తెలిపారు. అసైన్డ్ భూముల కేసులో ఒక ఫిర్యాదుదారు, కేసు మూసివేతకు నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) ఇవ్వాలని సీఐడీ-సిట్ అధికారులు తనపై ఒత్తిడి తెచ్చారని ఆరోపిస్తూ నిరసన పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. పరిస్థితులను బట్టి దర్యాప్తును ఆదేశించే అధికారం రాజ్యాంగబద్ధమైన కోర్టుగా హైకోర్టుకు ఉందని, నిర్దోషిగా తేలిన తర్వాత కూడా లేదా నిష్పాక్షిక విచారణ కోసం కేసును సీబీఐకి బదిలీ చేయవచ్చని వాదించారు. గత నెల విచారణ సందర్భంగా ప్రభుత్వం, సీఐడీ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ మరోసారి వాదనలు వినిపించారు. ఈ పిల్‌ను కొట్టివేయాలని కోరారు. చంద్రబాబుపై నమోదైన కేసుల్లో తగిన ఆధారాలు లభించలేదని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విజయవాడ ఏసీబీ కోర్టులో తుది నివేదికలు దాఖలు చేసిందని ఆయన తెలిపారు. ఆ నివేదికలను పరిశీలించిన ఏసీబీ కోర్టు కేసులను మూసివేయాలని ఆదేశించిందని హైకోర్టుకు వివరించారు. ఈ కేసుల మూసివేతను సవాలు చేస్తూ కొందరు వ్యక్తులు ఇప్పటికే హైకోర్టులో రివిజన్ పిటిషన్లు దాఖలు చేశారని తెలిపారు.

అయ్యప్ప సొసైటీపై సర్వే చేయాలి:

అధినేత్రి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇందుకోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నెల రోజుల గడువు ఇస్తున్నామని, లేదంటే తమ పార్టీ కార్యకర్తలే అక్రమ కట్టడాలకు 'రెడ్ మార్క్' వేస్తారని హెచ్చరించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అయ్యప్ప సొసైటీలో సుమారు 750 అక్రమ నిర్మాణాలు జరిగాయని కవిత ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులే దగ్గరుండి పర్మిషన్లు ఇప్పించి డబ్బులు దండుకుంటున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. భూములు, టీడీఆర్ అక్రమ దందాలు తప్ప సీఎం రేవంత్‌కు మరేమీ కనిపించడం లేదని ఆమె విమర్శించారు. ఈ వ్యవహారంలో సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అయ్యప్ప సొసైటీలో రిజిస్ట్రేషన్లు జరగవని, అక్కడ ఇళ్లు కొనుగోలు చేసి ప్రజలు నష్టపోవద్దని కవిత సూచించారు. గురుకుల ట్రస్ట్ భూములపై గతంలో తాము ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తుచేశారు. ఇదే సొసైటీలో నారాయణ, చైతన్య వంటి విద్యాసంస్థలు కూడా ఉన్నాయని ఆమె తెలిపారు. కేంద్ర మంత్రి అమిత్ షా హైదరాబాద్ పర్యటనపైనా కవిత స్పందిస్తూ, ఆయన కేవలం రాజకీయాలు మాట్లాడి వెళ్లారని, రాష్ట్రంలోని కరవు పరిస్థితులపై స్పందించలేదని విమర్శించారు.

పార్లమెంటుకు రండి చర్చిద్దాం..

విసరడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. వీధుల్లో కాకుండా పార్లమెంటులో చర్చకు రావాలని సూచించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై చర్చించేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడానికి కూడా సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. హర్యానాలోని కర్నాల్‌లో గురువారం జరిగిన బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడుతూ.. ప్రధాని మోదీతో చర్చ కావాలంటే ఆయనకు లేఖ రాయాలని రాహుల్‌కు సూచించారు. ఎస్ఐఆర్‌పై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తామని, పార్లమెంటుకు వచ్చి తన వాదనలు వినిపించాలని సవాల్ విసిరారు.దేశ వ్యతిరేకులు ఎవరు? విదేశీ శక్తులతో సంబంధాలు ఎవరికి ఉన్నాయి? ఆ సంబంధాల స్వరూపం ఏంటి? అనే అంశాలపై ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ రాహుల్ గాంధీ నవంబర్ 3న మరోసారి సవాల్ విసిరారు. ఎక్కడైనా, ఏ వేదికపైనైనా చర్చకు సిద్ధమని ఎక్స్‌లో పోస్టు చేశారు. మీడియా, దేశ యువత సమక్షంలో ఈ చర్చ జరగాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎస్ఐఆర్‌ను వ్యతిరేకించడాన్ని అమిత్ షా తప్పుబట్టారు. 2014, 2019, 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఎస్ఐఆర్ జరగలేదని, అయినా కాంగ్రెస్ ఓటమి పాలైందని వ్యాఖ్యానించారు. హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లోనూ ఎస్ఐఆర్ లేదని, అయినప్పటికీ కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదని అన్నారు. పార్లమెంటు సమావేశాలను సజావుగా సాగనివ్వకుండా.. బయట సభలు, ఆందోళనలతో గందరగోళం సృష్టిస్తున్నారని విమర్శించారు. వీధుల్లో జనాన్ని సమీకరించి ఆందోళనలు కొనసాగిస్తే బీజేపీ కార్యకర్తలు తగిన సమాధానం చెబుతారని షా హెచ్చరించారు. దేశ ప్రజలు రాహుల్ గాంధీని, కాంగ్రెస్‌ను పదేపదే తిరస్కరిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో నిర్వహించిన సభకు దేశవ్యాప్తంగా 10 లక్షల మందిని పిలిచామని కాంగ్రెస్ చెప్పిందని, అయితే సభా ప్రాంగణం సామర్థ్యం 70 వేల మందేనని, అందులోనూ సగం ఖాళీగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల వివరాలను కూడా ప్రజలకు వెల్లడించాలని అమిత్ షా డిమాండ్ చేశారు. ఆ వివరాలు తెలుసుకునే హక్కు దేశ ప్రజలకు ఉందని వ్యాఖ్యానించారు.

మురసు తుఫాను నష్టం అంచనాలు త్వరగా సిద్ధం చేయండి

కొత్తగూడెం జిల్లాల్లో ఏర్పడిన నష్టంపై రెండు, మూడు రోజుల్లో అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి సమర్పించాలని రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ప్రత్యేక హెలికాప్టర్‌లో సత్తుపల్లికి చేరుకున్న ఆయన సింగరేణి అతిథి గృహంలో రెండు జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వరద విపత్తు సమయంలో ప్రాణనష్టం జరగకుండా అధికారులు సమయస్ఫూర్తితో తీసుకున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు. రెండు జిల్లాల్లో విద్యుత్, వ్యవసాయంతో పాటు ఇతర రంగాల్లో జరిగిన నష్టాన్ని యుద్ధ ప్రాతిపదికన అంచనా వేయాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలో అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి మండలాలు, సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి మండల కేంద్రంతో పాటు బేతుపల్లి ప్రాజెక్టు పరిసరాల్లో వరద ప్రభావం కనిపించిందన్నారు. అధికారులు సమన్వయంతో వ్యవహరించి ప్రాణనష్టం జరగకుండా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.విద్యుత్, నీటిపారుదల, పంచాయతీరాజ్, వ్యవసాయ, మున్సిపల్ శాఖల వారీగా నష్టం అంచనాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. నివేదికలు అందిన వెంటనే అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. 2024లో మున్నేరు వాగు వరదల సమయంలో ఎదురైన పరిస్థితులను ఈ సందర్భంగా గుర్తుచేశారు. అప్పట్లో ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో లేకపోవడంతో 1,200 మంది పోలీసు, 700 మంది అగ్నిమాపక సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇప్పించినట్లు వివరించారు. సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు కొత్తగూడెం డివిజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా వర్షపాతం నమోదైందని మంత్రి పేర్కొన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనే సామర్థ్యం రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చేపట్టిన చర్యలను సమీక్షించారు. సమర్థంగా విధులు నిర్వహించిన రెండు జిల్లాల కలెక్టర్లను అభినందించారు.

రెస్క్యూ సిబ్బందికి పరామర్శ సత్తుపల్లి మండలం బేతుపల్లి ప్రాజెక్టులో చిక్కుకుని, అనంతరం సురక్షితంగా బయటపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎస్‌డీఆర్ఎఫ్ బృందం సభ్యులను మంత్రి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పునరావాస కేంద్రంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఉంటున్న కుటుంబాలను కలిసి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, జారే ఆదినారాయణ, రెండు జిల్లాల కలెక్టర్లు దివాకర్ టీఎస్, అంకిత్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అదనపు కలెక్టర్లు పి. శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌ఆర్ ట్యాక్స్' నిజమే అయితే చర్యలేవి?

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి 'ఆర్‌ఆర్ ట్యాక్స్' పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు.ఆర్‌ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు. 'ఆర్‌ఆర్ ట్యాక్స్' అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు.

రాష్ట్రంలో వీబీజీరామ్‌జీ అమలు భేష్

నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన అదనపు పనులను పరిశీలించి వీబీజీరామ్‌జీ కింద అనుమతించదగిన పనుల జాబితాను 375 పనులకు విస్తరించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన రాష్ట్ర గృహ నిర్మాణ పథకంతోపాటు, రాష్ట్రం సూచించిన పలు పనులను ఈ జాబితాలో చేర్చినట్లు కేంద్ర మంత్రి తన లేఖలో వెల్లడించారు.

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న జెడ్పిటీసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్.

ఎర్రకోట, మంత్రాలయం, మాధవరంలో పోలింగ్ కేంద్రాల భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ సరళి ని తనిఖీ చేసిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి. ఓటు వేసిన వెంటనే పోలింగ్ కేంద్రాల వద్ద గుమిగూడకుండా ఇళ్లకు వెళ్లాలి.



కర్నూల్ సిటీ నంది పత్రిక మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని ఎర్రకోట, మంత్రాలయం, మాధవరం గ్రామాల్లో ఉన్న సాధారణ, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గురువారం స్వయంగా సందర్శించి పోలింగ్ సరళిని, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విధుల్లో ఉన్న పోలీసు అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా మంత్రాలయంలో మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో పోలింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోందన్నారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక సాయుధ బలగాలను మోహరించామన్నారు. ఓటర్లందరూ ఎలాంటి భయభ్రాంతులకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటు వేసిన వెంటనే పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరూ గుమిగూడకుండా నేరుగా ఇళ్లకు వెళ్లాలన్నారు. ఎన్నికలు నిష్పాక్షికంగా, ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలు, ఓటర్లు పోలీసు యంత్రాంగానికి పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్నూలు ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఎమ్మిగనూరు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు మధుసుధన్ రావు, రామలింగమయ్య, కంబగిరిరాముడు, చిరంజీవి , ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఆలూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలించిన కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్ల పరిశీలన.

పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలి.



కర్నూల్ సిటీ నందిపత్రిక జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఆలూరు మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ గురువారం సందర్శించి భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ పూర్తయ్యే వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కర్నూలు ఎస్పీ తో పాటు హోంగార్డ్ డీఎస్పీ ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సీఐ మధుసూధన్ రావు, ఎస్ఐ మన్మధ విజయ్, ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

ముస్లిం హక్కుల పోరాట సమితి కర్నూలు జిల్లా అధ్యక్షుడిగా బొందిమడుగుల మహబూబ్ భాష



కర్నూల్ సిటీ నందిపత్రిక పత్తికొండ నియోజకవర్గానికి సామాజిక కార్యకర్త బొందిమడుగుల మహబూబ్ భాష ని ముస్లిం హక్కుల పోరాట సమితి కర్నూలు జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాజావలి గుంటూరులోని ప్రధాన కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ముస్లిం మైనారిటీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బొందిమడుగుల మహబూబ్ భాష మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ముస్లిం సోదరుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారం కోసం పోరాడతామని ఆయన తెలిపారు.ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్ళకే పెన్షన్,మైనారిటీలకు ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు,ఖబరస్తాన్లకు స్థలాలు కేటాయింపు ,మైనారిటీ నిధుల విడుదల,వక్ఫ్ భూముల పరిరక్షణ,నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ముస్లింల విద్యా,ఆర్థిక,సామాజిక ఎదుగుదలే ధ్యేయంగా రాబోయే రోజుల్లో జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలను ఏర్పాటు చేసి,సమితిని బలోపేతం చేస్తామని తెలిపారు. జిల్లాలోని ముస్లిం నాయకులు,యువకులు మరియు మేధావులు అందరూ కలిసికట్టుగా వచ్చి సమితి బలోపేతానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

నంద్యాల పట్టణాన్ని గ్రీన్ సిటీగా మార్చాలి



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 . (నంది పత్రిక):నంద్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది సమావేశ ముఖ్య లక్షణం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ చైర్మన్ అభ్యర్థికి మరియు కౌన్సిలర్లకు ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసినందున అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని మౌలానా షేక్ మొహమ్మద్ ఇద్రిస్ తెలిపారు.పట్టణంలో గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ నంద్యాల అభివృద్ధికి మీరందరూ కృషి చేయాలని కోరడం జరిగింది.చింతల మోహన్ రావు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో గెలిచిన రెండు పార్టీల అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీలకు అతీతంగా నంద్యాల పట్టణాన్ని గ్రీన్ సిటీగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ నాయకులు నంద్యాల పార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కరాటే బాలకృష్ణ గులాం హుస్సేన్ పఠాన్ సల్మాన్ ఖాన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు.



బేతంచెర్ల నవంబర్ 5 (నంది పత్రిక). నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం శ్రీ స్వామి అమ్మ వార్లకు భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీ లెక్కింపు ఈ నెల 6 వతేది శుక్రవారం (నేడే)+నిర్వహింప బడును ఈ లెక్కింపు 28/07/2026 వ తేదీనుండి 05/11/2026 వ తేది వరకు 101 రోజులకు భక్తులు సమర్పించ బడిన ముడుపులు లెక్కించెదరు.ఉప కమిషనర్ & శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు చైర్మన్ ఉన్నం ఎల్ల నాగయ్య, ఆధ్వర్యంలో ధర్మకర్తల సమక్షంలో, దేవాదాయ శాఖ తనిఖీ అధికారి డి. రమేష్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు చేపట్ట నున్నారని గురువారం ప్రకటన ద్వారా తెలియ జేశారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో అన్న దాన వితరణ.



బేతంచెర్ల నవంబర్ 5 (నంది పత్రిక). లయన్స్ క్లబ్ ఆఫ్ బేతంచెర్ల వారి ఆధ్వర్యంలో 05-11-2026 గురువారం నాడు శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి) నందు నొస్సం పుష్పావతి,నొస్సం నాగేశ్వర్ రెడ్డి దంపతుల కుమారుడు నొస్సం సతీష్ కుమార్ రెడ్డి జన్మదిన సందర్భంగా గర్భిణీలకు,చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు వచ్చిన వారికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం లయన్స్ క్లబ్ సభ్యులు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సూరా మధు సుధాకర్ రెడ్డి,వలిబాష,మారం పవన్ కుమార్, రామ కృష్ణ,సలీమ్, కమల్ భాష,మద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో ఓటు హక్కు వినియోగించుకున్న టీడీపీ కర్నూల్ జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



కర్నూల్ సిటీ నందిపత్రిక ఆదోని మండలం మండగిరి-2 లో స్థానిక ఆర్ట్స్ కాలేజ్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు.

జిల్లాలో పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల నిర్వహణ తీరును పరిశీలించిన టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



కర్నూల్ సిటీ నంది పత్రిక పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు, ఓటింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది కర్నూలు జిల్లాలో జరుగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పలు పోలింగ్ కేంద్రాలను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ సందర్శించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పించిన మౌలిక వసతులు, తాగునీరు, ఇతర సౌకర్యాలతో పాటు పోలింగ్ నిర్వహణ విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటింగ్ సరళి, పోలింగ్ కేంద్రాల్లో పరిస్థితులు, ఎన్నికల నిర్వహణ తీరుపై స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, ప్రశాంత వాతావరణంలో వినియోగించుకునేలా ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలని ఆమె ఆకాంక్షించారు.ఎన్నికల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, ఓటర్లకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ పర్యటనలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాసనమండలి మాజీ చైర్మన్ ఏ. చక్రపాణి యాదవ్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు



కర్నూల్ సిటీ నంది పత్రిక శాసనమండలి మాజీ చైర్మన్, సీనియర్ రాజకీయ నాయకులు ఏ. చక్రపాణి యాదవ్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అడ్వకేట్ బోయ క్రాంతి నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోయ క్రాంతి నాయుడు మాట్లాడుతూ, ఏ. చక్రపాణి యాదవ్ మరణం రాజకీయ రంగానికి, శాసన వ్యవస్థకు తీరని లోటని పేర్కొన్నారు. శాసనమండలి చైర్మన్‌గా ఆయన అందించిన సేవలు, సభా వ్యవహారాల నిర్వహణలో చూపిన అనుభవం, ప్రజాస్వామ్య విలువల పట్ల ఆయనకున్న నిబద్ధత చిరస్మరణీయమని కొనియాడారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదిగా సాధన చేస్తూ కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 1976 నుంచి 1985 వరకు శాసనమండలి సభ్యుడిగా, డిప్యూటీ చైర్మన్ గా ఉన్నారు. కర్ణాటక కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జిగా, ఏపీసీసీ సమన్వయ కర్తగా బాధ్యతలు నిర్వహించారు. 2007లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి శాసనమండలిని పునరుద్ధరించడంతో ఏపీ శాసనమండలి చైర్మన్ గా ఎన్నికయ్యారు. పదేళ్లపాటు అదే హోదాలో కొనసాగారు. విభజిత ఆంధ్ర ప్రదేశ్ శాసనమండలి చైర్మన్ గా గుర్తింపు పొందారు. వారి మరణం పట్ల కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని క్రాంతి నాయుడు ఆకాంక్షించారు.

నంద్యాలలో ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

- ఇళ్ల స్థలాలు, ప్రెస్ క్లబ్, ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

- జర్నలిస్టులపై దాడులను తీవ్రంగా ఖండించిన ఫెడరేషన్ నాయకులు



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 05 (నంది పత్రిక) ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నంద్యాలలో ఘనంగా నిర్వహించారు. నంద్యాల జిల్లా కేంద్రంలోని నూనెపల్లె వద్ద ఉన్న భగత్ సింగ్ గ్రంథాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి. మౌలాలి, జిల్లా కోశాధికారి ఎం. మస్తాన్, జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు ప్రకాశ్ చేత కేక్ కట్ చేయించి ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మౌలాలి, మస్తాన్, సుబ్బారాయుడు తదితరులు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో ఏపీడబ్ల్యూజేఎఫ్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుల వృత్తిపరమైన భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, కలం స్వేచ్ఛను కాపాడటంతో పాటు ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. నంద్యాల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, చిన్న పత్రికలను ప్రోత్సహించడంతో పాటు జర్నలిస్టుల కోసం ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరారు.ఏళ్ల తరబడి జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులకు అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కేటాయించి, పక్కా గృహాల నిర్మాణానికి ప్రభుత్వం సహకరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని నాయకులు పేర్కొన్నారు.ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నాయకులు సుబ్బారాయుడు, నగేష్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పంచలింగాలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీ బస్తిపాటి నాగరాజు



కర్నూల్ సిటీ నందిపత్రిక కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తన సొంత గ్రామమైన కర్నూలు రూరల్ మండలంలోని పంచ లింగాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.. కుటుంబ సభ్యులతో కలిసి గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో ఆయన ఓటు వేశారు.. అనంతరం గ్రామంలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి, పోలింగ్ సరళిని ప్రత్యక్షంగా పరిశీలించారు.. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరిన ఎంపీ, అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని సూచించారు.

కర్నూల్ ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమం



కర్నూలు సిటీ నందిపత్రిక కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ఆసుపత్రిలో నిర్వహిస్తున్న 'బ్రిక్స్ సూస్తాయినబుల్ లిఫెస్టైల్ వీక్ లో భాగంగా నేడు "సే నో టూ సింగల్ యూస్ ప్లాస్టిక్స్ " (ఒక్కసారి మాత్రమే వాడే ప్లాస్టిక్‌ను నివారించడం) అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడం, పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించడంతో పాటు ఆసుపత్రి ప్రాంగణంలో ప్లాస్టిక్ సేకరణ (ప్లాస్టిక్ కలెక్షన్ డ్రైవ్) మరియు పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. హెల్త్ ఇన్స్పెక్టర్లు జి. కృష్ణమూర్తి, టి. గోవిందు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఎమ్ ఓ డా పి పద్మజ డిప్యూటీ సి ఎస్ ఆర్ ఎమ్ ఓ వి పద్మజ , ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా కర్నూలు మండలం ఉల్చాల ఎంపీటీసీ 1 సిపిఎం పార్టీ అభ్యర్థి ధర్మవరం రాఘవేంద్ర నీ కాలర్ పట్టి బయటికి లాక్కొచ్చి కార్లో వేసిన ఎస్సై రామాంజనేయులు పై చర్యలు తీసుకోవాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్



కర్నూల్ సిటీ నంది పత్రిక ఉల్చాల ఎంపీటీసీ 1 సిపిఎం అభ్యర్థి డి.రాఘవేంద్ర నీ తాలూకా ఎస్సై రామాంజనేయులు ఊర్లో గొడవలు పెట్టడానికి పోటీ చేసావా అంటూ పోలింగ్ బూతుల దగ్గర నుండి కాలర్ పట్టుకొని లాక్కొచ్చి బయటికి వేయడం ప్రజాస్వామ్యాన్ని కూని చేయటమే అని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ తెలిపారు. విధులు సక్రమంగా నిర్వహించకుండా పక్షపాతంగా వ్యవహరిస్తూ తెలుగుదేశం ఏజెంటు లాగా పని చేసిన ఎస్సై రామాంజనేయులుపై శాఖ కపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులే తెలుగుదేశం పార్టీ ఏజెంటు లాగా సిపిఎం ఏజెంటు పై దాడి చేస్తుంటే బయటికి లాక్కొస్తుంటే చూస్తూ ఏంటి ఇది అని అడుగుతే ఎస్ఐ రామాంజనేయులు అభ్యర్థిని కాలర్ పట్టుకొని లాక్కెళ్లి కార్లో వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. జిల్లా ఎస్పీ గారు వెంటనే స్పందించి ఉల్చల గ్రామంలో గ్రామంలో ఎంపీటీసీ ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలాగా పోలీస్ బందోబస్తు పెంచి శాంతిభద్రతలను కాపాడాలని కోరారు.

ఎన్నికల ప్రజాస్వామ్యాన్ని కాపాడలేని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవిలో కొనసాగడానికి అర్హుడా?

అనిల్ చంద్ర పునేతా తక్షణమే రాజీనామా చేయాలి!

ఎన్నికల అక్రమాలకు, పోలీసుల పక్షపాతానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ బాధ్యత వహించాలి!

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో పూర్తిగా విఫలమయ్యారని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య



కర్నూల్ సిటీ నంది పత్రిక స్వేచ్ఛాయుత ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల కమిషన్ అధికార కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, ప్రజల ఓటు హక్కును, అభ్యర్థుల ఎన్నికల హక్కులను పరిరక్షించడంలో ప్రేక్షకపాత్ర వహించడం ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలిపెట్టు. ఎన్నికల అక్రమాలపై సీపీఐ ఎప్పటికప్పుడు ఫిర్యాదులు చేసినప్పటికీ వాటిపై సమర్థవంతమైన చర్యలు తీసుకోకపోవడం కమిషన్ నిర్లక్ష్యానికి నిదర్శనం. కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, మార్కాపురం, పల్నాడు, కాకినాడ, కర్నూలు, అనంతపురం, నంద్యాల జిల్లాల్లో సీపీఐ పోటీ చేసిన ప్రాంతాల నుంచి పోలీసుల పక్షపాత వైఖరి, ఎన్నికల ఏజెంట్లను అడ్డుకోవడం, బూత్ ఏజెంట్లను లోపలికి అనుమతించకపోవడం, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటనలో అక్రమాలపై అనేక ఫిర్యాదులు చేసినా ఎన్నికల కమిషన్ స్పందించకపోవడం దారుణం. రాత్రి 10 గంటలకు ప్రకటించిన పోలింగ్ శాతానికి, మరుసటి రోజు ఉదయం 10 గంటలకు వెల్లడించిన పోలింగ్ శాతానికి మధ్య 6 నుంచి 7 శాతం వరకు వ్యత్యాసం కనిపించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పోలింగ్ ముగిసిన తర్వాత, బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన అనంతరం అదనంగా ఓట్లు ఎలా పెరిగాయి? ఏ ప్రాతిపదికన ఈ గణాంకాలు మారాయి? దీనికి ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలి. గెలిచిన అభ్యర్థులకు డిక్లరేషన్ ఫారాలు ఇవ్వకుండా నిలుపుదల చేయడం, పోలీసుల జోక్యంతో ఎన్నికల ఫలితాల ప్రక్రియను ప్రభావితం చేయడం వంటి పరిణామాలు ఎన్నికల విశ్వసనీయతనే ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఇది కేవలం సీపీఐ పోటీ చేసిన ప్రాంతాల సమస్య మాత్రమే కాదు. రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లాల్లో రౌడీయిజం, గూండాయిజం, సైలెంట్ రిగ్గింగ్, బూత్‌ల ఆక్రమణలు, నాయకులు, అభ్యర్థుల బెదిరింపులు, కోట్లాది రూపాయల డబ్బు పంపిణీ వంటి ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యలు కొనసాగుతున్నాయన్న ఫిర్యాదులు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్, పోలీసు వ్యవస్థలోని కొందరు అధికారులు అధికార కూటమికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలను కూడా తేలిగ్గా తీసుకోలేం. అధికారంలో ఉన్నవారు ఎన్నికలను శాసిస్తే, ఎన్నికల కమిషన్ మౌనంగా చూస్తూ ఉంటే ప్రజాస్వామ్యానికి రక్షణ ఎక్కడ? పోలీసులే పక్షపాతానికి పాల్పడితే బాధితులు ఎవరికి ఫిర్యాదు చేయాలి? ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాల్సిన కమిషనే నిష్క్రియాపరంగా ఉంటే ప్రజలకు న్యాయం ఎలా జరుగుతుంది?పదవులు శాశ్వతం కాదు. రాజ్యాంగ బాధ్యతలు అత్యంత పవిత్రమైనవి. పదవీ విరమణ చేసిన పదేళ్ల తర్వాత తిరిగి రాజ్యాంగబద్ధమైన పదవిని చేపట్టిన వ్యక్తి, ఆ పదవికి ఉన్న స్వతంత్రతను, నిష్పక్షపాత ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరించకూడదు. అధికార పార్టీ పట్ల విధేయతా? లేక రాజ్యాంగం పట్ల నిబద్ధతా? అనేది అనిల్ చంద్ర పునేతా తేల్చుకోవాలి.ఎన్నికల కమిషనర్‌గా కొనసాగడానికి అనిల్ చంద్ర పునేతాకు ఇక నైతిక అర్హత లేదు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసినందుకు నైతిక బాధ్యత వహించి తక్షణమే రాజీనామా చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి డిమాండ్ చేస్తోంది. ఎన్నికల అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన అధికారులు, పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడాల్సిన రాజ్యాంగ సంస్థలు అధికార పార్టీకి అనుబంధ సంస్థలుగా మారకూడదు. ప్రజల ఓటు హక్కు అధికార పార్టీ ఆస్తి కాదు. ప్రజాస్వామ్యం పాలకుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడేది కాదు!అని గుజ్జుల ఈశ్వరయ్య పేర్కొన్నారు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ 20 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక



బనగానపల్లె నవంబర్ 5నంది పత్రిక ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 20వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏపీజెఎఫ్ యూనియన్ జర్నలిస్టు సభ్యులు బనగానపల్లె లో గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులుజి. మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో యూనియన్ జర్నలిస్టులు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ20 సంవత్సరాల నుండి జర్నలిస్టుల హక్కుల సాధన కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం పోరాటం చేస్తున్నట్లు తెలిపారు జర్నలిస్టుల హక్కుల కోసం, సంక్షేమం కోసం, సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి ఎం రామచంద్రా రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు జీవీ సుబ్రహ్మణ్యం, బనగానపల్లె మండల గౌరవ అధ్యక్షులు ఎం రఘురామిరెడ్డి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య, మండల కార్యదర్శి సూర్య రాజేష్ ,నాయకులు వెంకట రాముడు, ఆర్.టి. వి ఓబులేసు, నగేష్ , రమణ గౌడ్ కుమారస్వామి, సీమ రత్నం బి .సాదక్ భాష, జనగలం రామాంజనేయులు పాల్గొన్నారు

వైసీపీ నాయకునికి మాజీ ఎమ్మెల్యే ఘన నివాళి



కోయిలకుంట్ల నవంబర్ 5నందిపత్రిక కోవెలకుంట్ల పట్టణం రంగరాజు పేట లో నివాసముండే వైసీపీ నాయకుడు ఎత్తపు చంద్ర శేఖర్ రెడ్డి (వయసు 67 సంవత్సరాలు)అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి గురువారంకోవెలకుంట్ల లోని వారి స్వగృహానికి వెళ్లి మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్సీపీ నాయకులు సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, చిక్కెప్పలి ప్రసాద్ రెడ్డి,అక్బర్ బాషా తదితరులు ఆయన మృతికి నివాళి అర్పించారు.

గ్రామీణ విద్యార్థినుల్లో సైన్స్, టెక్నాలజీ పట్ల అవగాహన సదస్సు



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 . (నంది పత్రిక):: ఐఈఈఈ సైట్ హైదరాబాద్ సెక్షన్ ఆధ్వర్యంలో, నంద్యాల శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్) సహకారంతో "ప్రాజెక్ట్ ఆశా కిరణ్" కార్యక్రమాన్ని నవంబర్ 3, 4 తేదీల్లో పాణ్యం మండలం నెరవాడ గ్రామంలోని మహాత్మా జ్యోతిబా ఫూలే ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించారు. కళాశాల ఐఈఈఈ కంప్యూటర్ సొసైటీ స్టూడెంట్ బ్రాంచ్ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశాయి.గ్రామీణ విద్యార్థినుల్లో సైన్స్, టెక్నాలజీ పట్ల ఆసక్తిని పెంపొందించి, వారిని నూతన ఆలోచనలు, ఆవిష్కరణల వైపు ప్రోత్సహించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం. ఐఈఈఈ సైట్ హైదరాబాద్ సెక్షన్ చేపట్టిన ప్రాజెక్ట్ ఆశా కిరణ్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడంతో పాటు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. "అన్వేషించు ప్రయోగించు ఆవిష్కరించు సృష్టించు" అనే నినాదంతో నిర్వహించిన ఈ రెండు రోజుల వర్క్‌షాప్లో హాండ్స్ ఆన్ లోట్ ప్రాజెక్ట్ డెవలప్మెంట్ ఇన్ అగ్రికల్చర్ హీల్త్కే అప్లికేషన్స్" అనే అంశంపై విద్యార్థినులకు ప్రత్యేక శిక్షణ అందించారు. ఇందులో భాగంగా లొట్ పరికరాల పనితీరు, సెన్సార్ల వినియోగం, స్మార్ట్ ఫార్మ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో స్మార్ట్ మానిటరింగ్ విధానాలు, ఆరోగ్య సంరక్షణలో లోత్ అప్లికేషన్లు మరియు వివిధ డిజైన్ ఛాలెంజ్లపై ప్రయోగాత్మక అవగాహన కల్పించారు. విద్యార్థినులు స్వయంగా ప్రాజెక్టులను రూపొందించేలా నిపుణులు మార్గనిర్దేశం చేశారు.



కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం

డాక్టర్ మురళీకృష్ణ కార్డియాలజీ విభాగం, డాక్టర్ తనూజ ఫెర్టిలిటీ,గైనకాలజీ విభాగం ఏర్పాటు

ప్రారంభించిన ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ

అత్యాధునిక క్యాత్ ల్యాబ్ , గుండె ఆంజియో ప్లాస్టిక్ చికిత్సల వసతుల ఏర్పాటు: కార్డియాలజిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ.





నంద్యాల ప్రతినిధి. నవంబర్ 05 . (నంది పత్రిక):గురువారం స్థానిక శ్రీనివాస్ నగర్ రైతు బజార్ సమీపంలో కృష్ణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభమైంది.ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మురళీకృష్ణ,ప్రముఖ ఇన్ ఫర్టిలిటీ, గైనకాలజీ నిపుణురాలు డాక్టర్ తనూజ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆసుపత్రిని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ తనూజ మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో గుండె జబ్బులకు సంబంధించిన వైద్యానికి అవసరమైన అత్యాధునిక పరికరాలు, వసతులతో ఏర్పాటు చేశామని, గుండె జబ్బుల ఐసీయూ, క్యాత్ ల్యాబ్ సౌకర్యం ద్వారా యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టి, గుండె బైపాస్ ఆపరేషన్లు చేయడానికి ఆస్కారం ఉంటుందని, నంద్యాల జిల్లా ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు తక్కువ ఖర్చుతో అందించాలన్నదే తమ ఆశయమని తెలిపారు.తనూజ ఫెర్టిలిటీ సెంటర్ లో సంతాన లేమి తో బాధపడే వారికి ప్రత్యేక చికిత్స, స్త్రీ వ్యాధి చికిత్సలు, ప్రసూతి వైద్య వసతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవతో పాటు ఈ హెచ్ ఎస్ మరియు అన్ని రకాల ఇన్సూరెన్స్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నామని తెలిపారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ కార్డియాలజిస్ట్ గా ఈ ప్రాంతంలో సుపరిచితుడైన డాక్టర్ మురళీకృష్ణ ఈ ఆసుపత్రి ప్రారంభించడం అభినందనీయమన్నారు. ఈ ఆస్పత్రి ద్వారా పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కోరారు. నంద్యాల జిల్లా ప్రజలు ఈ ఆసుపత్రిలో ఉన్న సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు. డాక్టర్ రవి కృష్ణ, సీనియర్ వైద్యులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ జఫరుల్లా, ఐఎంఏ రాష్ట్ర నాయకులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ పనిల్ కుమార్, మహిళా విభాగం నాయకులు డాక్టర్ శైలజ,డాక్టర్ లలిత, డాక్టర్ షబ్నం, న్యూరాలజిస్ట్ డాక్టర్ జయకృష్ణ, చిన్నపిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ నిత్యా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యుడైన డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ తనూజ లను లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ ఆధ్వర్యంలో సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ సోమశేఖర రెడ్డి, డాక్టర్ సౌజన్య, డాక్టర్ హరిత, డాక్టర్ సాయి కృష్ణ,లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ నిజాముద్దీన్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు, ఉపాధ్యక్షులు కూరా ప్రసాద్, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కన్నయ్య, కర్నూలు డిప్యూటీ తహసిల్దార్ చంద్రకళ, సత్యవీడు సబ్ ట్రెజరీ ఆఫీసర్ రవి కుమార్, అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.



ఓటర్ల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక వైద్య శిబిరం

సుంకేసుల గ్రామంలో ఉచిత వైద్య సేవలు.. డాక్టర్ తలారి శ్రీవిద్య ఆధ్వర్యంలో వైద్య బృందం సేవలు



పోరుమామిళ్ల, నవంబర్ 5 (నంది పత్రిక):కడప జిల్లా పోరుమామిళ్ల మండల పరిధిలోని దమనపల్లి పంచాయతీ సుంకేసుల గ్రామంలో గురువారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఓటర్ల సౌకర్యార్థం ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రానికి ఓటు వేసేందుకు వచ్చే వృద్ధులు, మహిళలు ఎండ తీవ్రతతో పాటు ఇతర అనారోగ్య సమస్యలకు గురికాకుండా వైద్య ఆరోగ్య శాఖ ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది.

డాక్టర్ తలారి శ్రీవిద్య ఆధ్వర్యంలో వైద్య సేవలు : పోరుమామిళ్ల వైద్యాధికారి డాక్టర్ తలారి శ్రీవిద్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో ఓటర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి ఐశ్వర్య దుర్గ, స్థానిక ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొని సేవలందించారు.

ఉచితంగా ఆరోగ్య పరీక్షలు, మందుల పంపిణీ : శిబిరంలో భాగంగా ఓటర్లకు రక్తపోటు, మధుమేహ పరీక్షలతో పాటు సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఎండ తీవ్రత కారణంగా నీరసానికి గురయ్యే వారికి ఓఆర్ఎస్ ద్రావణ ప్యాకెట్లు అందించారు. జ్వరం, ఒళ్లు నొప్పులు, దగ్గు, జీర్ణకోశ సమస్యలకు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలు, కాలానుగుణ వ్యాధుల నివారణపై డాక్టర్ శ్రీవిద్య, ఐశ్వర్య దుర్గ ప్రజలకు అవగాహన కల్పించారు.

వైద్య సిబ్బంది సేవలపై గ్రామస్థుల హర్షం : ఎన్నికల విధుల్లో భాగంగా పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లకు వైద్య సహాయం అందుబాటులో ఉంచడంపై సుంకేసుల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వృద్ధులకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని తెలిపారు. బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ఓటర్ల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇచ్చిన డాక్టర్ తలారి శ్రీవిద్య, సామాజిక ఆరోగ్య అధికారి ఐశ్వర్య దుర్గతో పాటు వైద్య సిబ్బందిని స్థానికులు అభినందించారు.

రామాపురం పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత.. పోలీసుల తీరుపై వైసీపీ నేతల విజ్ఞప్తి

ఓటర్లకు రక్షణ కల్పించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



బద్వేల్, నవంబర్ 5 (నంది పత్రిక):వైఎస్ఆర్ కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం మండలం రామాపురం గ్రామంలో జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలింగ్ కేంద్రంలోని బూత్‌లో ఇంకు బాటిల్ పోశారంటూ ప్రచారం జరగడంతో వివాదం చెలరేగింది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ, వైఎస్ఆర్‌సీపీ యువ నాయకుడు దేవసాని ఆదిత్య రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలో పెద్ద సంఖ్యలో టీడీపీకి చెందిన వ్యక్తులు అక్కడికి చేరుకోవడంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. తమపై దాడికి ప్రయత్నించే పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆదిత్య రెడ్డి పోలీసులతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రం వద్ద శాంతిభద్రతలను కాపాడాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని కోరారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఓటు హక్కును వినియోగించుకునే ప్రతి ఒక్కరికీ రక్షణ కల్పించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుధమ్మ, ఆదిత్య రెడ్డి పోలీసులను కోరారు.

చెంచులక్ష్మి వేంకటేశ్వరస్వామి ఆలయానికి టీజీవీ గ్రూప్ తరపున రూ.10 లక్షల విరాళం



కర్నూలుసిటీ నందిపత్రిక భక్తి, దైవ సంకల్పంతో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సొంత డబ్బులతో వైభవంగా నిర్మించడం ఎంతో అభినందనీయమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులోని శ్రీ చెంచులక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన విశేష అభిషేకము, మూలమంత్ర హోమము, హారతి, తీర్థ పూజల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణం వెనుక నిర్వాహకుల సంకల్పం, పట్టుదల ఎంతో గొప్పవని అన్నారు. వారి దృఢ సంకల్పం వల్లే ఇంత అద్భుతమైన ఆలయ నిర్మాణం పూర్తయిందని కొనియాడారు. ఇలాంటి గొప్ప ఆలయ నిర్మాణం కర్నూలులో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా టీజీవీ గ్రూప్ తరఫున ఆలయానికి రూ. 10 లక్షల విరాళాన్ని మంత్రి అందజేశారు. మంచి కార్యక్రమాలకు, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తమ టీజీవీ గ్రూప్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. కర్నూలులో ఇంత గొప్ప ఆలయం నిర్మాణం కావడం నగర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ప్రజలందరూ ఈ ఆలయాన్ని సందర్శించి స్వామివారి ఆశీస్సులు పొందాలని మంత్రి టీజీ భరత్ కోరారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించిన ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్

ఎన్నికల వ్యయ నియంత్రణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై క్షేత్రస్థాయిలో పరిశీలన

పాణ్యం, గోస్పాడు, బండి ఆత్మకూరు మండలాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్ పి. శ్యామల



నంద్యాల బ్యూరో, నవంబర్ 05(నంది పత్రిక):- నంద్యాల జిల్లాలో నిర్వహిస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల వ్యయ పరిశీలకురాలు (ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్) పి. శ్యామల ఆయా మండలాల్లో పర్యటించి పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా పాణ్యం మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రంతో పాటు గోస్పాడు మండలంలోని రాయపాడు గ్రామం, బండి ఆత్మకూరు మండలంలోని పోలింగ్ కేంద్రాలను ఆమె గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరు, ఎన్నికల వ్యయాలకు సంబంధించిన అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగేలా సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె సూచించారు.

భారత వైమానిక దళంలో అగ్నివీర్వాయు, ఎయిర్‌మెన్‌గా యువతకు ఉజ్వల ఉద్యోగావకాశాలు

డిసెంబర్ 6న నంద్యాలలో భారత వైమానిక దళం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం

16 నుంచి 22 ఏళ్ల వయస్సు గల విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల బ్యూరో, నవంబర్ 5(నంది పత్రిక):- జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్న భారత వైమానిక దళంలో యువతకు లభించే ఉద్యోగావకాశాలపై అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 6వ తేదీన నంద్యాలలో ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో భారత వైమానిక దళానికి చెందిన 12వ ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్ ప్రతినిధులు శేఖర్, నిధీష్‌లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారిని కలిసి, డిసెంబర్ 6న నంద్యాలలో నిర్వహించనున్న యువత అవగాహన కార్యక్రమానికి సంబంధించిన అధికారిక వినతిపత్రాన్ని సమర్పించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అనువైన వేదిక కేటాయించడం, జిల్లాలోని కళాశాలల నుంచి విద్యార్థులను పెద్ద సంఖ్యలో భాగస్వాములను చేయడం, విస్తృత ప్రచారం కల్పించడం, పోలీసు బందోబస్తుతో పాటు వైద్య, అగ్నిమాపక సిబ్బందిని అందుబాటులో ఉంచడం వంటి అంశాల్లో జిల్లా యంత్రాంగం సహకరించాలని ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా జిల్లాలోని యువతకు భారత వైమానిక దళంలోని ఉద్యోగావకాశాలు, అర్హతలు, ఎంపిక విధానంపై స్పష్టమైన అవగాహన కలగడంతో పాటు, దేశ రక్షణలో భాగస్వాములయ్యే దిశగా ప్రోత్సాహం లభించనుందని కలెక్టర్ తెలిపారు.

పెద్దకాకానిలో ఓటు హక్కువినియోగించుకున్న సినీ దర్శకుడు బోయపాటి శ్రీను



గుంటూరు బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక పెద్దకాకాని హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ప్రముఖ సినీ దర్శకుడు బోయపాటి శ్రీను తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెద్దకాకాని హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఉదయం నుంచే ఓటర్లు భారీగాతరలివస్తుండగా,ఈ క్రమంలో సినీ దర్శకుడు బోయపాటి శ్రీను తన ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. క్యూలో ఉన్న ఓటర్లతో ఎంతో కలుపుగోలుగా మాట్లాడుతూ,అందరినీ పేరు పేరున పలకరించారు. అనంతర ఆయన తన ఓటును విజయవంతంగా వేసి బయటకు వచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

ప్రజా తీర్పును గౌరవించడం నేర్చుకోండి

వైఎస్సార్‌సీపీ నాయకులకు టీడీపీ కార్పొరేటర్ల హితవు



కర్నూలు సిటీ నందిపత్రిక ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల సమయంలో ప్రజలు ఇచ్చిన తీర్పును ప్రతి ఒక్కరూ గౌరవించాలని కర్నూలు నగరపాలక సంస్థకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. టీడీపీ కార్పొరేటర్లు ప్రవీణ్ కుమార్, సురేంద్ర, సుంకన్న, కృష్ణవేణి, లలితతో పాటు మాజీ కార్పొరేటర్ పామన్న తదితరులు గురువారం రాష్ట్ర మంత్రి టీజీ భరత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 1వ తేదీన జరిగిన కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో 23వ వార్డు నుంచి టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆనంద్ 118 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. అయితే ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక వైఎస్సార్‌సీపీ నాయకులు తమ అభ్యర్థే గెలిచారని, మంత్రి టీజీ భరత్ తన అధికారాన్ని ఉపయోగించి టీడీపీ అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటింపజేశారని ఆరోపణలు చేయడం సరికాదని ఖండించారు. నగరపాలక సంస్థ ఎన్నికల్లో తమ పార్టీకి చెందిన అభ్యర్థులు కూడా కొన్ని స్థానాల్లో ఓటమి పాలయ్యారని, అయినప్పటికీ ప్రజల తీర్పును గౌరవిస్తూ ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు మాత్రం 23వ వార్డు విషయంలో మంత్రి టీజీ భరత్ పై అనవసరమైన విమర్శలు చేయడం తగదన్నారు. మంత్రి టీజీ భరత్ తన అధికారాన్ని ఉపయోగించి అభ్యర్థులను గెలిపించుకోవాలనుకుంటే అన్ని స్థానాల్లోనూ కూటమి అభ్యర్థులే విజయం సాధించేవారని, వైఎస్సార్‌సీపీకి 11 స్థానాలు కూడా దక్కేవి కావని పేర్కొన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ గెలిస్తే ఒకలా, ప్రత్యర్థి పార్టీ గెలిస్తే మరోలా మాట్లాడటం వైఎస్సార్‌సీపీ నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. మంత్రి టీజీ భరత్ తమకు రాజకీయాల్లో హుందాతనంతో వ్యవహరించడం నేర్పించారని, ప్రత్యర్థులపై అనవసర విమర్శలు చేయడం తమకు అలవాటు చేయలేదని తెలిపారు. తాము కూడా వైఎస్సార్‌సీపీ నాయకులపై ఎన్నో విమర్శలు చేయగలమని, కానీ ప్రజాస్వామ్య సంప్రదాయాలను గౌరవిస్తూ సంయమనం పాటిస్తున్నామని చెప్పారు. ఇప్పటికైనా వైఎస్సార్‌సీపీ నాయకులు 23వ వార్డు విజయం విషయంలో మంత్రి టీజీ భరత్‌పై చేస్తున్న విమర్శలను వెనక్కి తీసుకోవాలని, కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని సూచించారు. ఇకపై మంత్రి టీజీ భరత్‌పై అనవసరమైన విమర్శలు చేస్తే తగిన రీతిలో స్పందిస్తామని హెచ్చరించారు.

మహానంది మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ సునీల్ షోరాన్



మహానంది నవంబర్ 05 (నంది పత్రిక):- మహానంది మండలంలో జడ్పీటీసీ/ఎంపీటీసీ ఎన్నికల ఎన్నికల సరళని ఎస్పీ సునీల్ షోరాన్ పరిశీలించారు. మండలంలోని బుక్కాపురం, మహానంది, అల్లినగరం, గోపవరం, సీతారామపురం తదితర పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టిన భద్రతా ఏర్పాట్లను, పోలీసు బందోబస్తును పరిశీలించి, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. విధుల్లో ఉన్న సిబ్బంది ఎవరూ నిర్లక్ష్యం, అలసత్వం వహించకుండా సమన్వయంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ పూర్తయి బ్యాలెట్ బాక్సులు స్ట్రాంగ్ రూమ్ వద్దకు చేరుకునేంత వరకు పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ సూచించారు.మరియు తిమ్మాపురం ఏపీ మోడల్ స్కూల్, బుక్కాపురం, గాజులపల్లి గ్రామంలో ఏఎస్పీ సుస్మిత పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సిబ్బందిని అప్రమత్తం చేస్తూ భద్రతా చర్యలను పర్యవేక్షించారు.

కొత్తచెరువు, బుక్కపట్నం, ఓడిసి మండలాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్పర్సన్ కమ్మరి పార్వతమ్మ



కర్నూలు సిటీ నందిపత్రిక సత్యసాయి జిల్లా, పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచేరువు, బుక్కపట్నం, ఓడిసి మండలాలలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా పలు మండలాలలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అలాగే అక్కడి ఓటింగ్ శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు అత్యంత ప్రశాంతమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉదయం నుండే ప్రజలు పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకుంటున్నారు. వృద్ధులు, మహిళలు, యువత అందరూ ఎంతో ఉత్సాహంతో ఓటు వేయడానికి ముందుకు వస్తుండటం చాలా సంతోషాన్ని కలిగిస్తోంది.పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేశారు. తాగునీరు, నీడ, క్యూ లైన్ల నిర్వహణ, దివ్యాంగులు మరియు వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. పోలింగ్ సిబ్బంది, పోలీస్ శాఖ వారు సమన్వయంతో పనిచేస్తూ ఎన్నికలు సజావుగా సాగేలా చూస్తున్నారు.ఈ సందర్శనలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు, ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్ పర్సన్, నంద్యాల పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కమ్మరి పార్వతమ్మ పాల్గొని, ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించడం జరిగింది దాదాపు అన్ని పోలింగ్ కేంద్రాల్లో 80శాతం పోలింగ్ జరిగింది.

సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవనశైలిపై విద్యార్థులకు అవగాహన

పొగాకు, మద్యపానం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి.. డాక్టర్ వై. శ్రీనివాసులు

అయోడిన్ లోపం, రక్తహీనత, వ్యక్తిగత పరిశుభ్రతపై ఆరోగ్య విద్య



ఐద్వేల్, నవంబర్ 5 (నంది పత్రిక)మున్సిపాలిటీ పరిధిలోని సురేంద్రనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ బి ఎస్ కె), రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమం (ఆర్ కె ఎస్ కె), సుస్థిర జీవనశైలి కార్యక్రమాల్లో భాగంగా ఈ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వై. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పొగాకు, మద్యపానం, గంజాయి వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటి వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, శారీరక, మానసిక నష్టాల గురించి వివరించారు. కౌమారదశలో బాలబాలికల్లో చోటుచేసుకునే శారీరక, మానసిక మార్పులపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంగయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోషక విలువలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆహారంలో అయోడిన్ కలిగిన ఉప్పును ఉపయోగించాలని, అయోడిన్ లోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యలను వివరించారు. పోషకాహార లోపాలు, వాటి వల్ల వచ్చే వ్యాధులు, చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.ఆర్‌కేఎస్‌కే కౌన్సిలర్ భారతీ మాట్లాడుతూ బాలికలు రుతుక్రమ సమయంలో పాటించాల్సిన పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్తహీనత నివారణకు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. అనంతరం బ్రిక్స్ కార్యక్రమంలో భాగంగా సుస్థిర జీవనశైలిని పాటిస్తామని ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి, ఉపాధ్యాయుల బృందం, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎం, అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, కిష్టప్ప, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



హమ్మయ్య! ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయ్ !

బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 5: ఏదో జరుగుతుంది! ఏదో జరగబోతోంది! అన్న ఊహాగానాలకు తెరపడే విధంగా బండి ఆత్మకూరు మండలంలో గురువారం జరిగిన ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో 14 ఎంపీటీసీలు, ఒక జడ్పిటిసి అభ్యర్థిత్వానికి జరిగిన ఎన్నికలు ఎవరు ఊహించని విధంగా ప్రశాంతంగా జరగడంతో అధికార యంత్రాంగం తో పాటు, ప్రత్యేకించి పోలీసు యంత్రాంగం హమ్మయ్య! అనే రీతిలో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గ్రామాలలో స్వల్ప సంఘటనలు మినహాయించి ఇలాంటి సంఘటనలు మండలంలో చోటు చేసుకోకపోవడం విశేషం. ఎన్నికలలో తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం పూటనే ప్రజలు అన్ని గ్రామాలలో ఓటు వేసేందుకు ఉత్సాహం కనబరిచారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేకంగా బారికెడ్లను ఏర్పాటుచేసి, ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేందుకు అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది.

సమస్యాతక గ్రామాలైన ఈర్నపాడు కడమల కాలువ సంత జూటూరు, లింగాపురం గ్రామాలలో పోలీసులు ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించారు. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ ఆదేశాల మేరకు, ఏ ఎస్ పి సుస్మిత రంగనాథన్ పర్యవేక్షణలో గ్రామాలలో పోలీసులు పర్యటించి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి పరిశీలించారు. ప్రజలు పోలింగ్ కేంద్రాలలో ఓటు వేసేందుకు వచ్చిన పరిస్థితులలో ఎలాంటి ఆరోగ్య పరిస్థితులను ఎదుర్కొనకుండా ఉండేందుకు బండి ఆత్మకూరు, నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఉన్న 42 పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ఎస్ఐ జగన్మోహన్ గ్రామాలలో పర్యటించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో 38,380 మంది ఓటర్లు ఉండగా 30, 793 మంది పోలింగ్ కేంద్రాలలో తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి లీలావతి మండలంలోని పలు కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు.



పోలింగ్ కేంద్రాలలో హాజరైన సిబ్బందికి ఎలాంటి సౌకర్యాలు కలగకుండా , ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తిగా సహకరించడంతో పోలీస్ యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష ఇచ్చారు. ఎన్నికలవ్యయ ప్రత్యేక పరిశీలకురాలు శ్యామల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు.







పత్తికొండలో ఓటు హక్కు వినియోగించుకున్న డిసిసి అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు



కర్నూలు సిటీ నందిపత్రిక స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా గురువారం జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికల సందర్భంగా కర్నూలు జిల్లా పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం పత్తికొండలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు న్యాయవాది బోయ క్రాతి నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం క్రాంతి నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర సమరయోధుల పార్టీ అని, దేశంలో శాశ్వత అభివృద్ధి పనులు జరిగినవి అంటే అది కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరిగాయని నేటి ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టును ఇంతవరకు రెండు ప్రభుత్వాలు మారిన పూర్తి చేయడం లేదని, అభివృద్ధి అంటే కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని బోయ క్రాంతి నాయుడు అభిప్రాయపడ్డారు. ఆయనతోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకుడు జి శ్రీనివాసులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

105 ఏళ్ల వయస్సులో ఓటేసిన వృద్ధురాలు



జూపాడుబంగ్లా, నవంబర్ 5: (నంది పత్రిక) మండల పరిధిలోని తంగడంచ గ్రామంలో ప్రజాస్వామ్యంలో ఓటు విలువను చాటి చెప్పారు.105 ఏళ్ల దస్తగిరమ్మ జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల లో భాగంగా ఆరోగ్య సమస్యలు వేధిస్తున్నప్పటికీ పోలింగ్ కేంద్రానికి చేరుకొని తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె ఆదర్శంగా నిలిచారు.

ప్రశాంత వాతావరణంలో జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్..!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి

21 మండలాల్లో 599 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్

4,56,650 మంది ఓటర్లలో 3,27,781 మంది ఓటు హక్కు వినియోగంతో.. 71.78 శాతం పోలింగ్ నమోదు

జెడ్పీటిసి ఎన్నికల్లో 72.15 శాతం, ఎంపిటిసి ఎన్నికల్లో 68.74 శాతం పోలింగ్

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక: వైఎస్సార్ కడప జిల్లాలో గురువారం నిర్వహించిన జెడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా సజావుగా సాగినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. జిల్లాలోని 21 మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన 599 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించగా, ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని 16 జెడ్పీటిసి, 55 ఎంపిటిసి స్థానాలకు సంబంధించి ఉదయం నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభమైందని, అన్ని కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లతో ఎన్నికల ప్రక్రియ కొనసాగినట్లు కలెక్టర్ వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పోలీసు బందోబస్తు మధ్య పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించినట్లు తెలిపారు.

జిల్లా మొత్తం పోలింగ్ వివరాలు: జిల్లా వ్యాప్తంగా మొత్తం 4,56,650 మంది ఓటర్లకు గాను 3,27,781 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 71.78 శాతం పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్ వెల్లడించారు. ఇందులో 1,65,930 మంది పురుషులు, 1,61,851 మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు.

జెడ్పీటిసి ఎన్నికల పోలింగ్ వివరాలు: జిల్లాలో 16 జెడ్పీటిసి స్థానాలకు సంబంధించి 4,32,523 మంది ఓటర్లకు గాను 3,12,070 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 72.15 శాతం పోలింగ్ నమోదైనట్లు కలెక్టర్ వెల్లడించారు.

ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ వివరాలు: జిల్లాలో 55 ఎంపిటిసి స్థానాలకు సంబంధించి ఎన్నికలు జరిగిన మండలాల్లో 3,00,611 మంది ఓటర్లకు గాను 2,06,640 మంది ఓటు వేశారు. దీంతో 68.74 శాతం పోలింగ్ నమోదైనట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టామని, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది, పోలీసు అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించడం వల్ల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా సాగిందని పేర్కొన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ పెట్టెలను పోలీసు భద్రత మధ్య నిర్దేశించిన స్వీకరణ కేంద్రాలకు తరలించి, స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రపరిచేందుకు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు.



కల్లూరు మండలంలో పరిషత్ ఎన్నికలు ప్రశాంతం

జెడ్పిటిసి ఎంపీటీసీ ఓటు నమోదు 81.79 శాతం

బాక్సుల్లో నిక్షిప్తమైన అభ్యర్థుల జయాపజయాలు

ఓటు హక్కు వినియోగించుకున్న ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులు





కర్నూలు సిటీ నంది పత్రిక కల్లూరు మండలం లో 13 ఎంపీటీసీ స్థానాలకు ఒక జడ్పిటిసి స్థానానికి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం ఓట్లు 38, 497 ఉండగా 31, 473 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో 81.79 శాతం ఓటు నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు పోటీచేయుచున్న ఎంపీటీసీ సభ్యులు జడ్పిటిసి సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను పోలీస్ బందోబస్తుతో కర్నూల్ డిగ్రీ కళాశాల ఫర్ మెన్ స్ట్రాంగ్ రూమ్ వద్దకు తరలించారు. ఏడవ తేదీ కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు.

మహానంది మండలంలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్...

76.90 శాతం ఓటింగ్ నమోదు...

ఉత్సాహంగా తరలివచ్చిన ఓటర్లు...

వీల్ చైర్లు లేక వృద్ధులు, వికలాంగులు అవస్థలు..




మహానంది నవంబర్ 05 (నంది పత్రిక):- మహానంది మండలంలో ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో మొత్తం 30,176 మంది ఓటర్లు ఉండగా, వారిలో 23,204 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, దీనితో మండల వ్యాప్తంగా 76.90 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) అబ్దుల్ రహిమాన్ తెలిపారు.పోలింగ్‌లో పురుషులు 11,156 మంది, మహిళలు 12,048 మంది, ఇతరులు ముగ్గురు చొప్పున మొత్తం 23,207 మంది ఓటు వేసినట్లు ఆయన పేర్కొన్నారు.

ఉత్సాహంగా తరలివచ్చిన ఓటర్లు.. గురువారం ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభమైంది. ప్రజాస్వామ్య పండుగలో భాగస్వాములు కావడానికి ఓటర్లు ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్దకు ఉత్సాహంగా తరలివచ్చారు. కేంద్రాల వద్ద ఓటర్లు కిలోమీటర్ల మేర క్యూ లైన్లలో బారులు తీరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు సైతం పోలింగ్‌లో చురుగ్గా పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు..

గట్టి పోలీస్ బందోబస్తు.. మండలవ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియ అంతా ప్రశాంత వాతావరణంలో ముగిసిందని అధికారులు వెల్లడించారు...

వీల్ చైర్లు లేక వృద్ధులు, వికలాంగులు అవస్థలు.. పోలింగ్ ప్రశాంతంగా సాగినప్పటికీ కొన్నిచోట్ల వృద్ధులు, వికలాంగులకు ఇబ్బందులు తప్పలేదు. పలు గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద వీల్ చైర్లు అందుబాటులో లేకపోవడంతో వారు తీవ్ర అవస్థలు పడ్డారు. అధికారులు తదుపరి ఎన్నికలకైనా ఇలాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.




మహానంది మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి



మహానంది నవంబర్ 05 (నంది పత్రిక):- మహానంది మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరుగుతున్న ఎన్నికల సరళిని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి గురువారం స్వయంగా పరిశీలించారు. మండలంలోని తిమ్మాపురం, మహానంది, బుక్కాపురం, మరియు గాజులపల్లె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో ఓటింగ్ ప్రక్రియ జరుగుతున్న తీరును, ఓటర్ల స్పందనను క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలింగ్ కేంద్రాల వద్ద విధుల్లో ఉన్న ఎన్నికల అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడారు. ఓటింగ్ శాతం, శాంతిభద్రతల పరిస్థితి మరియు పోలింగ్ సరళికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల ప్రక్రియ అంతా ప్రశాంతంగా, సజావుగా సాగేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.



ప్రశాంతంగా పోలింగ్



జూపాడుబంగ్లా, నవంబర్: 5(నంది పత్రిక) జూపాడుబంగ్లా మండలంలోని పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం ఏడు గంటల నుంచే ఓటర్లు బారులు తీరారు. దీంతో పోలింగ్ కేంద్రాల వద్ద భారీ క్యూలైన్లు కనిపించాయి. వృద్ధులు సైతం తరలివచ్చారు. వీరు పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు ఎన్నికల సిబ్బంది సహకరించారు. చాలామంది యువత మొదటిసారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ గట్టి బందోబస్తు నిర్వహించారు. మండలంలోని మొత్తం ఓటర్లు 30525 మంది ఓటు హక్కు వినియోగించుకోవలసి ఉండగా 20438 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.74.94 శాతం పోలింగ్ అయినట్లు అధికారులు తెలిపారు.

మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్

కడప నవంబర్ 5 (నంది పత్రిక రిపోర్టర్)శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్ పర్సన్ శ్రీమతి ఝాన్సీ లక్ష్మీబాయి జన్మదినోత్సవ సందర్భంగా 06-11-2026 న కడప, కే సిక్స్, క్యాంపస్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడమైనది. రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఒకరి రక్తదానం మరొకరి ప్రాణాన్ని కాపాడుతుందని తెలియజేస్తూ చైతన్య స్టాఫ్ అందరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవ లసిందిగా శ్రీ చైతన్య విద్యా సంస్థల డైరెక్టర్ నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు

ఓబులంపల్లె పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ మనీషా



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 5 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లె పోలింగ్ కేంద్రాన్ని గురువారం మధ్యాహ్నం నంద్యాల సబ్ కలెక్టర్ మనీషా, రిటర్నింగ్ అధికారి హరి గోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ ప్రక్రియ, ఓటర్లకు కల్పించిన మౌలిక సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా కొనసాగుతున్నట్లు వారు ఆరా తీశారు. ఎంపీడీఓ నూర్జహాన్, ఎమ్మార్వో జ్యోతి రత్నకుమారి ఉన్నారు.

కృష్ణాపురంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన టిడిపి జెడ్పిటిసి పోరెడ్డి రాజశేఖర్ రెడ్డి



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 5 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతంలో జరుగుతున్నది. టిడిపి పార్టీ తరుపున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పో రెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్ని గ్రామాలు తిరుగుతూ పోలింగ్ సరలిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓటు హక్కు వినియోగిం చుకున్న పత్రికా ప్రతినిధి



కడప నవంబర్ 5 (నంది పత్రిక రిపోర్టర్) వేంపల్లి జడ్.పి.టి.సి /ఎం.పి.టి.సి ఎన్నికల సందర్భంగా వేంపల్లి పోలింగ్ బూతు నందు పత్రికా ప్రతినిధి బి.నాగేంద్ర తన శ్రీమతితో కలిసి ఓటు హక్కును వినియో గించు కున్నారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియో గించుకోవాలని, ప్రజాస్వా మ్యాన్ని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది..



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 5 నంది పత్రిక ఆళ్లగడ్డ మండలంలో 33 గ్రామాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎన్నికల పోలింగ్ సజావుగా సాగింది ఉదయం 7 గంటలకు ప్రారంభమైన సాయంకాలం 5 గంటల వరకు పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. . ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డి.ఎస్.పి పి రవికుమార్ రూరల్ సీఐ బీవీ రమణ ఎస్సై పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించారు. ఆళ్లగడ్డ మండలంలో28825 మొత్తం ఓటర్ల సంఖ్య ఉండగా తమ ఓటు హక్కును 22,614 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని మండలం మొత్తం ఓటింగ్ శాతం 78. 45 శాతం వినియోగించుకున్నారని ఎన్నికల అధికారులు హరి గోపాల్ ఎంపిడిఓ నూర్జహాన్ బేగం తెలిపారు.

ఉండి మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ





ఉండి బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల ప్రక్రియ

-74.14శాతంతో ముగిసిన పోలింగ్

-ఓటు హక్కును వినియోగించుకున్న 18903 మంది ఓటర్లు

కొత్తపల్లి – నంది పత్రిక : మండలంలోని 12 గ్రామంచాయతీలకు' గాను 9 ఎంపీటీసీ, 1 జెడ్పీటీసీ స్థానానికి గురువారం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారి వెంకట శివారెడ్డి, అసిస్టెంట్ ఎన్నికల అధికారులు దాసరి మేరి, ఉమారాణిల ఆధ్వర్యంలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభం అయి 9 గంటల వరకు పూర్తి మందకొడిగా ఓటింగ్ ప్రక్రియ సాగింది. కేవలం 15 శాతం మాత్రమే జరిగింది. తర్వాతా పోలింగ్ ప్రక్రియ పుంజుకొని సాయంత్రం 5 గంటల సమయానికి 74.14 శాతంకు చేరుకొని పూర్తి అయింది. మండలంలో మొత్తం 25494 మంది ఓటర్లు ఉన్నారు. అయితే ఇందులో 18903 మంది ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 29 పోలింగ్ కేంద్రాలలో ఎటువంటి అల్లర్లు, గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరకుండా ఆత్మకూరు సర్కిల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, కొత్తపల్లి ఎస్ఐ జయశేఖర్ లు పోలీసు సిబ్బందితో పటిష్ట భద్రత చేపట్టారు. ఇరు పార్టీల ఎంపీటీసీ అభ్యర్థులు, జెడ్పిటీసీ అభ్యర్థులు వారి ఓటు హక్కున వినియోగించుకున్నారు.



శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో సోదరి నివేదిత జయంతి సదస్సు





నంద్యాల సిటీ బ్యూరో అక్టోబర్ 28 (నంది పత్రిక)

నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో సోదరి నివేదిత జయంతిని పురస్కరించుకొని విద్యార్థుల్లో జాతీయ భావాలు, సేవా దృక్పథం, నైతిక విలువలు, దేశభక్తి, మహిళా సాధికారత పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన సదస్సును ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్, ముఖ్య అతిథి, ప్రిన్సిపల్, డీన్ ఆఫ్ అకాడమిక్స్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి సోదరి నివేదిత ఆశయాలను స్మరించుకుంటూ ఆమె జీవితంలోని ఆదర్శాలను నేటి యువతకు పరిచయం చేశారు. కార్యక్రమం వందేమాతరం గీతాలాపనతో ప్రారంభమైంది. జాతీయ భావనను, మాతృభూమి పట్ల గౌరవాన్ని ప్రతిబింబించే వందేమాతరం గీతం కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చింది. సోదరి నివేదిత చిత్రపటానికి కళాశాల అధ్యక్షులు ముఖ్య అతిథులు పూలమాల పుష్పాలు సమర్పించి ఘనంగా భక్తి ప్రపత్తులతో నివాళులర్పించారు అనంతరం విద్యార్థులు సోదరి నివేదిత జీవితం, ఆమె సేవలు, భారతీయ సంస్కృతి పట్ల ఆమెకున్న గౌరవం, విద్యా రంగానికి ఆమె చేసిన కృషి వంటి అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యార్థులు చక్కగా ప్రసంగిస్తూ సోదరి నివేదిత జీవితంలోని స్ఫూర్తిదాయకమైన సంఘటనలను వివరించారు. ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు సేవాభావం, క్రమశిక్షణ, నిబద్ధత, దేశభక్తి వంటి లక్షణాలను అలవరచుకోవాలని తమ ప్రసంగాల ద్వారా తెలియజేశారు. విద్యార్థుల ప్రసంగాలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, మహనీయుల జీవిత చరిత్రలను అధ్యయనం చేయడం ద్వారా యువతకు స్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, లక్ష్యసాధన పట్ల పట్టుదల కలుగుతాయని వివరించారు.సోదరి నివేదిత జీవితం త్యాగం, సేవ, విద్య, దేశభక్తి వంటి ఉన్నతమైన విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభ్యున్నతికి కూడా ప్రతి విద్యార్థి కృషి చేయాలని సూచించారు. విద్యార్థి దశ అనేది జీవితానికి బలమైన పునాది వేసుకునే అత్యంత ముఖ్యమైన దశ అని, ఈ సమయంలో క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు మంచి ఆలోచనలు, సత్ప్రవర్తన, సామాజిక బాధ్యతలను అలవరచుకోవాలని హితవు పలికారు.విద్య అనేది కేవలం ఉద్యోగాన్ని పొందడానికి మాత్రమే పరిమితం కాకూడదని, అది వ్యక్తిత్వ వికాసానికి, సమాజంలో మార్పు తీసుకురావడానికి ఉపయోగపడాలని ఆయన సందేశమిచ్చారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని, నిరంతర కృషి ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. ఇటువంటి సదస్సులు విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు దేశ చరిత్ర, సంస్కృతి, మహనీయుల సేవల పట్ల అవగాహనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చాను.

ముఖ్య అతిథి డాక్టర్ గెలివి సహదేవుడు సందేశంఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ వైద్యులు, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు విద్యార్థులకు తన అమూల్యమైన సందేశాన్ని అందించారు. ఆయన వంటి ప్రముఖ వ్యక్తి ఈ కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడటం కళాశాలకు, విద్యార్థులకు గౌరవప్రదమైన అవకాశంగా నిర్వాహకులు భావించారు.తన ప్రసంగంలో సోదరి నివేదిత జీవితం నుంచి యువత నేర్చుకోవాల్సిన విలువలు, సమాజ సేవ యొక్క ప్రాధాన్యత, విద్య ద్వారా వ్యక్తి జీవితంలో కలిగే మార్పు వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు పుస్తక జ్ఞానాన్ని సంపాదించడంతో పాటు మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇతరుల పట్ల గౌరవం, సహానుభూతి, సేవాభావం కలిగి ఉండాలని సూచించారు.విద్యార్థి దశలోనే మంచి అలవాట్లను పెంపొందించుకోవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మార్గదర్శకత్వాన్ని గౌరవించడం, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడం ఎంతో ముఖ్యమని వివరించారు.

సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలంటే విద్యార్థులు తమ ప్రతిభను సరైన దిశలో వినియోగించుకోవాలని, ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలని ప్రోత్సహించారు. సోదరి నివేదిత వంటి మహనీయుల జీవితాలను అధ్యయనం చేయడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, సేవా తత్పరత, బాధ్యతాయుతమైన పౌరసత్వం వంటి లక్షణాలు అభివృద్ధి చెందుతాయని ఆయన సందేశమిచ్చారు.

సోదరి నివేదిత జీవితం యువతకు స్ఫూర్తి

సోదరి నివేదిత అసలు పేరు మార్గరెట్ ఎలిజబెత్ నోబుల్. స్వామి వివేకానందుని బోధనలకు ఆకర్షితులై భారతదేశానికి వచ్చిన ఆమె, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, విద్యా రంగాల పట్ల విశేషమైన నిబద్ధతను ప్రదర్శించారు. ముఖ్యంగా మహిళా విద్య, బాలికల అభ్యున్నతి, సమాజ సేవకు తన జీవితాన్ని అంకితం చేశారు. భారతీయులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు, విద్య ద్వారా సమాజంలో చైతన్యం తీసుకురావడానికి కృషి చేశారు.

ఆమె జీవితం త్యాగం, అంకితభావం, మానవత్వం, విద్య పట్ల నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తుంది. నేటి విద్యార్థులు ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యలో రాణించడంతో పాటు సమాజానికి తమ వంతు సేవ చేయాలని ఈ సదస్సు ద్వారా సందేశం అందించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కేబీవీ సుబ్బయ్య మాట్లాడుతూ త్యాగనిరతికి సమాజసేవకు సోదరి నివేదిత మార్గదర్శకమని జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు. టీన్ ఆఫ్ అకాడమిక్స్ శ్రీమతి ప్రగతి మేడం మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాకాలంలోనే సేవ కార్యక్రమాల పట్ల ఆసక్తిని కలిగి ఉండి సామాజిక సేవలో భాగస్వాములు కావాలని తేలిక గొప్ప నిదర్శనం సోదరి నివేదిత అని అన్నారు. ముఖ్యంగా మహిళల విద్యాభివృద్ధికి వికాసానికి ఆమె ఎంతో కృషి చేశారని కాబట్టి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పుడు విద్యార్థులు మహనీయుల యొక్క చరిత్రలు తెలుసుకోవాలని అది మీ వ్యక్తిత్వాన్ని పెంపొందించే విధంగా కృషి చేయాలని అన్నారు. అధ్యాపకుల మార్గదర్శకత్వంలో విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ ప్రసంగాల ద్వారా సోదరి నివేదిత పట్ల గౌరవాన్ని, ఆమె ఆశయాల పట్ల అవగాహనను వ్యక్తం చేశారు.విద్యార్థుల్లో పాఠ్యాంశాల పరిజ్ఞానంతో పాటు సామాజిక చైతన్యం, జాతీయ సమైకృత, నైతిక విలువలు, మహనీయుల జీవితాల పట్ల అవగాహన పెంపొందించేందుకు కళాశాల నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రాధాన్యతను సంతరించుకుంది.సోదరి నివేదిత జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ అవగాహన సదస్సు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. మహనీయుల ఆశయాలను తెలుసుకొని, వాటిని తమ జీవితాల్లో ఆచరణలో పెట్టడం ద్వారా మంచి వ్యక్తులుగా, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలనే సందేశంతో కార్యక్రమం కొనసాగింది.

శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాల విద్యార్థుల సమగ్ర వికాసం, వ్యక్తిత్వ నిర్మాణం, జాతీయ చైతన్యం, సామాజిక బాధ్యతలను పెంపొందించే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గెలీలి సహదేవుడు గారిని కళాశాల యాజమాన్యం ఘనంగా శాలుగా మెమెంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ పుల్లయ్య పీటర్స్ పాల్ మస్తాన్ కళాశాల విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.





పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్టీవో



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 5: ఆత్మకూరు ఆర్డీవో వెంకట శివ గురువారం బండి ఆత్మకూరు మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మండలంలోని పెద్దదేవలాపురం, సంత జుటూరు, బండి ఆత్మకూరు పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎన్నికల పనితీరును ఆయన పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటుచేసిన వసతులను గురించి ఆర్డీవో ఆరా తీశారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు ఏర్పాటుచేసిన వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్డిఓ వెంకట శివ వెంట తహసిల్దార్ పద్మావతమ్మ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

మొగల్తూరు మండలంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



మొగల్తూర్ బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో జరుగుతున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వివిధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



దుగ్గిరాల పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.

- ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధం: ఎమ్మెల్యే చింతమనేని.

- ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటర్లకు పిలుపు.

దుగ్గిరాల బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్‌లో భాగంగా దెందులూరు శాసనసభ్యులు శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు గురువారం ఉదయం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రానికి (పీఎస్ నం: 71) చేరుకున్న ఆయన, సాధారణ ఓటరులా క్యూలైన్ నిబంధనలను పాటిస్తూ బ్యాలెట్ పద్ధతిలో తన ఓటును వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుడికి లభించిన అత్యంత పవిత్రమైన, శక్తివంతమైన హక్కు ఓటు మాత్రమేనని పేర్కొన్నారు. పల్లెల సమగ్రాభివృద్ధి, సమర్థవంతమైన స్థానిక నాయకత్వాన్ని ఎన్నుకోవడానికి ఈ ఎన్నికలు అత్యంత కీలకమని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని విధాలా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దెందులూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంత ఓటర్లందరూ పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి నిర్భయంగా, స్వతంత్రంగా నూటికి నూరు శాతం తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు..



పశ్చిమగోదావరి జిల్లాలో విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి....

జడ్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి

భీమవరం బ్యూరో చీఫ్ ప్ నవంబర్ 5 నంది పత్రిక

అర్నబ్ తుపాను తీవ్ర ప్రభావంతో పశ్చిమగోదావరి జిల్లాలో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించేందుకు చేపట్టిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి, గృహ విద్యుత్ సరఫరాను పూర్తిస్థాయిలో పునరుద్ధరించినట్లు ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. గురువారం భీమవరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన తుపాను కారణంగా విద్యుత్ శాఖకు జరిగిన నష్టం, చేపట్టిన పునరుద్ధరణ పనులు, ప్రస్తుత పరిస్థితుల వివరాలను వెల్లడించారు. జిల్లాలో తుపాను ప్రభావానికి గురైన 98 విద్యుత్ ఉపకేంద్రాల్లో పునరుద్ధరణ పనులు 100 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ప్రభావితమైన 67, 33 కేవీ విద్యుత్ లైన్లలో 65 లైన్లను పునరుద్ధరించగా, మిగిలిన రెండు లైన్ల పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. అదేవిధంగా 475 ,11 కేవీ విద్యుత్ లైన్లలో 472 లైన్లను పునరుద్ధరించినట్లు తెలిపారు. మిగిలిన మూడు లైన్లను కూడా గురువారం సాయంత్రానికి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. తుపాను కారణంగా దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను తొలగించడం, అధిక, అల్ప పీడన విద్యుత్ లైన్లపై పడిన చెట్లను తొలగించడం, కొత్త విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయడం వంటి పనులను భారీ స్థాయిలో చేపట్టామన్నారు. రాష్ట్రంలోని వివిధ విద్యుత్ పంపిణీ సంస్థల సిబ్బందితో పాటు తెలంగాణ రాష్ట్రానికి చెందిన విద్యుత్ సిబ్బంది కూడా పునరుద్ధరణ పనుల్లో పాల్గొని సేవలందించారని తెలిపారు.జిల్లాలో తుపాను ప్రభావానికి గురైన ఆరు విభాగాలు, 20 మండలాల్లోని 409 గ్రామాల్లో గృహ విద్యుత్ సరఫరాను 100 శాతం పునరుద్ధరించినట్లు వెల్లడించారు. జిల్లాలో 17,584 ప్రభావిత ఆక్వా విద్యుత్ సర్వీసులకు గాను 14,595 సర్వీసులకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని, మిగిలిన 2,989 ఆక్వా సర్వీసులతో పాటు వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు కూడా రానున్న ఒకటి, రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో విద్యుత్ సరఫరా అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు.జిల్లావ్యాప్తంగా 226 బృందాలకు చెందిన 3,254 మంది అధికారులు, విద్యుత్ సిబ్బంది నిరంతరం పునరుద్ధరణ పనుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. తుపాను కారణంగా విద్యుత్ రంగానికి ప్రాథమిక అంచనా ప్రకారం రూ.50.49 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. ముందస్తు జాగ్రత్తలు, సమన్వయ చర్యల కారణంగా ఎలాంటి ప్రాణ, పశు నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల విద్యుత్ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి గృహ విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించారని సీఎండీ తెలిపారు. ప్రజలకు విద్యుత్ అంతరాయాల వల్ల కలిగిన ఇబ్బందులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు సిబ్బంది అంకితభావంతో పనిచేశారని అభినందించారు.విద్యుత్ సమస్యల పరిష్కారానికి సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు

పశ్చిమగోదావరి జిల్లా కాల్ సెంటర్: 9490610152

-భీమవరం డివిజన్: 9493177646- నరసాపురం డివిజన్: 7382050943

-తాడేపల్లిగూడెం డివిజన్: 9493177806

జిల్లాలో ఎక్కడైనా విద్యుత్ అంతరాయాలు లేదా ఇతర విద్యుత్ సమస్యలు తలెత్తితే పై నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని, వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని సీఎండీ తెలిపారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ,అర్నబ్ తుపాను కారణంగా జిల్లాలో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో అంకితభావంతో పనిచేయడం వల్లే ఇంత తక్కువ సమయంలో విద్యుత్ లైన్ల పునరుద్ధరణ పనులను వేగంగా పూర్తి చేయడం సాధ్యమైందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. తుపాను సమయంలో విద్యుత్ శాఖ సిబ్బంది చూపిన సమన్వయం, సమర్థవంతమైన పనితీరు అభినందనీయమని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ప్రతి ఒక్కరూ ఎంతో కష్టపడి పనిచేశారని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పశ్రీ, విద్యుత్ శాఖ డైరెక్టర్ సూర్య ప్రకాష్, ఎస్ఈ పి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు



నాలుగు మండలాల్లో జడ్పిటిసి, ఎంపీటీసీ పోలింగ్ కేంద్రాల సందర్శన.. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక నియోజకవర్గంలో జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో భాగంగా నందిగామ నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో వివిధ పోలింగ్ కేంద్రాలను కూటమి నాయకులతో కలిసి సందర్శించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య . ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాల్లో కొనసాగుతున్న పోలింగ్ సరళిని, ఓటింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా ఎన్నికల నిర్వహణ తీరును సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితులను, ఓటర్లకు కల్పించిన సౌకర్యాలను పరిశీలిస్తూ కూటమి నాయకులతో చర్చించారు.



ఎస్ఆర్ఆర్కేఆర్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లు, రిసెప్షన్ కేంద్రాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక భీమవరంలోని ఎస్ఆర్ఆర్కేఆర్ కళాశాలలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు హాళ్లు, భీమవరం డివిజన్‌కు సంబంధించిన రిసెప్షన్ కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల సామగ్రి స్వీకరణ, పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సుల భద్రత, స్ట్రాంగ్ రూమ్‌లలో చేపట్టిన ఏర్పాట్లు, కౌంటింగ్ హాళ్లలో అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల ప్రకారం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు..



ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

రాష్ట్ర టిడిపి కార్యదర్శి గోగిశెట్టి నరసింహారావు

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 5 నంది పత్రిక ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఓటరు తమ ఓటు హక్కును ప్రధానంగా వినియోగించుకోవాలని ప్రైమ్ 9 సంస్థ డైరెక్టర్ గోగిశెట్టి నరసింహారావు పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని శిరివెళ్ల మండలం వీరారెడ్డిపల్లె గ్రామంలో గురువారం జరిగిన ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో ఆయన తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తమ స్వగ్రామ మైన వీరారెడ్డిపల్లె పోలింగ్ కేంద్రంలో ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు అనేది ఒక ఆయుధం వంటిది అన్నారు.ఆయన రాక సందర్భంగా గ్రామం లోని ఆయన అభిమానులలో నూతన ఉత్తేజం నెలకొంది.



బోస్టన్‌లో నల్గొండ యువతి అదృశ్యం... కొనసాగుతున్న గాలింపు

అమెరికాలోని బోస్టన్‌లో ఉన్నత చదువుల కోసం వెళ్లిన నల్గొండ జిల్లా యువతి శ్రీజ కోయ (23) అదృశ్యమైన ఘటన తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. నవంబర్ 2వ తేదీ రాత్రి నుంచి ఆమె కనిపించకుండా పోగా, నాలుగు రోజులు గడిచినా ఆచూకీ లభ్యం కాలేదు. శ్రీజ కోసం బోస్టన్ పోలీసులు గాలింపు చర్యలను ముమ్మరం చేసి, ప్రజల సహాయం కోరుతున్నారు.

పశ్చిమగోదావరి జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ సరళి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక పశ్చిమగోదావరి జిల్లా లో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ సరళి జిల్లాలోమొత్తం ఓట్లు 10 లక్షల 52 వేల 927, పురుషులు 5 లక్షల 20,713, మహిళలు 5 లక్షల 32 వేల 203, ఇతరులు 11, పోలైన పురుషుల ఓట్లు 365,443, మహిళా ఓట్లు 368708, మొత్తం పోలైన ఓట్లు 734155,మొత్తం పశ్చిమగోదావరి జిల్లా పోలింగ్ సరళి ముగిసే సమయానికి)69.73 శాతంశాతం గా నమోదైనట్లు కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.



జిల్లాలో మండలాలు వారిగా నమోదైన పోలింగ్ శాతం

ఆచంట మండలం లో 65.22 పోలింగ్ నమోదు,
ఆకివీడు మండలంలో పోలింగ్ నమోదు, 65.18
అత్తిలి మండలంలో70.4 పోలింగ్ నమోదు,
భీమవరం మండలంలో 72.01 పోలింగ్ నమోదు,
యలమంచిలి మండలంలో70.42 పోలింగ్ నమోదు,
గణపవరం మండలంలో68.77 పోలింగ్ నమోదు,
ఇరగవరం మండలంలో 68.86 పోలింగ్ నమోదు,
కాళ్ల మండలంలో 69.84 పోలింగ్ నమోదు,
మొగల్తూరు మండలంలో 70.25 పోలింగ్ నమోదు,
నరసాపురం మండలంలో 72.18 పోలింగ్ నమోదు,
పాలకొల్లు మండలంలో 70.43 పోలింగ్ నమోదు,
పాలకోడేరు మండలంలో 65.79 పోలింగ్ నమోదు,
పెంటపాడు మండలంలో73.56 పోలింగ్ నమోదు,
పెనుగొండ మండలంలో 67.19 పోలింగ్ నమోదు,
పెనుమంట్ర మండలంలో 68.53 పోలింగ్ నమోదు,
పోడూరు మండలం 68.56, కూలింగ్ నమోదు,
తాడేపల్లిగూడెం మండలంలో 76.62. పోలింగ్ నమోదు,
తణుకు మండలంలో 69.84. పోలింగ్ నమోదు,
ఉండి మండలంలో69.62. పోలింగ్ నమోదు, వీరవాసరం మండలంలో 68.60 పోలింగ్ నమోదు, అయినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

భీమవరం పట్టణంలో వరద ముప్పు నివారణకు ముందస్తు చర్యలు....

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక భీమవరం పట్టణంలో వరద ముప్పును నివారించేందుకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ముందస్తు రక్షణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల్లోకి నీరు ప్రవేశించకుండా ఇసుక బస్తాలతో రక్షణ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షాలు, వరద పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వరద ముప్పును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సిద్ధంగా ఉందని తెలిపారు

ఎన్నికల విధులు నిర్వహించి రాత్రి ఆలస్యంగా ఎన్నికల సామగ్రిని అప్పగించిన పోలింగ్ సిబ్బందికి ఓడీ సౌకర్యం కల్పించాలి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రికఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ విధులకు హాజరై, పోలింగ్ అనంతరం రాత్రి ఆలస్యంగా రిసెప్షన్ కేంద్రాలకు చేరుకుని ఎన్నికల సామగ్రిని అప్పగించిన పోలింగ్ సిబ్బంది పట్ల సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి, పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం ఎన్నికల సామగ్రిని రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించే వరకు విధుల్లోనే కొనసాగిన సిబ్బంది సేవలను గుర్తించాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఆలస్యంగా విధులు ముగించుకుని వచ్చిన అటువంటి పోలింగ్ సిబ్బందికి ఓడీ (ఆన్ డ్యూటీ) సౌకర్యం కల్పించే అంశాన్ని పరిశీలించి, నిబంధనల మేరకు తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

ట్రంప్ ప్రభుత్వంలో తొలి వికెట్.. పౌర హక్కుల విభాగం చీఫ్ హర్మీత్ ధిల్లాన్ రాజీనామా

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వంలోని పౌర హక్కుల విభాగం చీఫ్‌గా పనిచేస్తున్న భారత సంతతి అధికారిణి, ట్రంప్ గట్టి మద్దతుదారైన హర్మీత్ కౌర్ ధిల్లాన్ తన పదవికి రాజీనామా చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత ట్రంప్ యంత్రాంగం నుంచి వైదొలగిన తొలి సీనియర్ అధికారి ఈమే కావడం గమనార్హం.హర్మీత్ ధిల్లాన్ రాజీనామా విషయాన్ని అటార్నీ జనరల్ టాడ్ బ్లాంచె గురువారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. “ఆమె ప్రతీ అమెరికన్ పౌర స్వేచ్ఛను కాపాడారు. ఎలాంటి భయం లేకుండా నిష్పక్షపాతంగా చట్టాన్ని అమలు చేశారు. ఆమె సేవలకు డిపార్ట్‌మెంట్ తరఫున కృతజ్ఞతలు. భవిష్యత్తులో ఆమె మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాం“ అని బ్లాంచె పేర్కొన్నారు.అయితే, తాను మధ్యంతర ఎన్నికలకు నెల రోజుల ముందే రాజీనామా సమర్పించానని, కానీ ఎన్నికలు ముగిసే వరకు పదవిలో కొనసాగాలని ట్రంప్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ సూసీ వైల్స్ కోరారని హర్మీత్ ధిల్లాన్ ఫాక్స్ న్యూస్‌కు వెల్లడించారు. సాధారణంగా అమెరికాలో మధ్యంతర ఎన్నికల తర్వాత అధ్యక్షుడు తన యంత్రాంగాన్ని పునర్‌వ్యవస్థీకరించుకునేందుకు వీలుగా సీనియర్ అధికారులు వైదొలగడం ఆనవాయితీ.ట్రంప్‌కు గట్టి మద్దతుదారు అయినప్పటికీ, కొన్ని విషయాల్లో హర్మీత్ భిన్నంగా వ్యవహరించారు. ముఖ్యంగా, వలసదారుల విషయంలో సిక్కు ట్రక్కు డ్రైవర్లను లక్ష్యంగా చేసుకోవడాన్ని ఆమె తీవ్రంగా వ్యతిరేకించారు. ఆగస్టులో ఒక సిక్కు డ్రైవర్ ప్రమాదానికి కారణమైనప్పుడు, “కొందరు ఈ విషాదాలను అదనుగా తీసుకుని చట్టాన్ని గౌరవించే సిక్కు, భారత సంతతి డ్రైవర్లపై వారి మూలాల కారణంగా దాడి చేస్తున్నారు. ఇక్కడే పుట్టిన లేదా చట్టబద్ధంగా వలస వచ్చిన ఈ డ్రైవర్లు చాలా దేశభక్తి కలిగిన వారు, కష్టపడి పనిచేసేవారు“ అని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 18 నెలల తన పదవీకాలంలో హర్మీత్ అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. పౌర హక్కుల విభాగం దృష్టిని సాంప్రదాయకంగా మైనారిటీల హక్కుల పరిరక్షణ నుంచి యూదు వ్యతిరేకత, మత స్వేచ్ఛ, తుపాకీ హక్కులు, మహిళల క్రీడలలో ట్రాన్స్‌జెండర్ల భాగస్వామ్యం వంటి అంశాల వైపు మళ్లించారు. దీనివల్ల ఆఫ్రికన్-అమెరికన్లు వంటి మైనారిటీల ఓటు హక్కు కోసం పనిచేసిన ఆ విభాగంలోని చాలా మంది న్యాయవాదులు రాజీనామా చేశారు. 2020 ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించిన వారిలో హర్మీత్ కూడా ఉన్నారు.

జిల్లాలో జరుగుతున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియను ఆన్‌లైన్‌లో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లాలో జరుగుతున్న జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా పర్యవేక్షించారు. జిల్లాలోని వివిధ మండలాల్లో పోలింగ్ కేంద్రాల వారీగా జరుగుతున్న పోలింగ్ సరళి, ఓటర్ల హాజరు, పోలింగ్ శాతం, ఎన్నికల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేస్తూ పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో జీ రమణ ఉన్నారు.

తణుకులో గోస్తనీ కాలువ పొంగి రహదారిపైకి చేరిన వరద నీరు పరిశీలన.....

మున్సిపల్ అధికారులు నిరంతరం పరిస్థితులను పర్యవేక్షిస్తూ ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





తణుకు బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక తణుకు పట్టణంలో ఆంధ్రా షుగర్స్ ఎదురుగా ఉన్న గోస్తనీ కాలువ పొంగి వరద నీరు రహదారిపైకి చేరడంతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం పరిశీలించారు. ఈ నేపథ్యంలో ఆమె సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. రానున్న గంటల్లో మరిన్ని వర్షాలు నమోదయ్యే అవకాశం ఉన్నందున మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తూ అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు.కాలువలో నీటి ప్రవాహాన్ని, రహదారిపై వరద నీటి పరిస్థితిని నిరంతరం అంచనా వేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ క్షేత్రస్థాయి వివరాలు, తీసుకుంటున్న చర్యలపై ఉన్నతాధికారులకు నివేదికలు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. **కలెక్టర్ వెంట తణుకు మున్సిపల్ కమిషనర్ ఉన్నారు....**





జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా కొనసాగుతున్నాయి

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక గురువారం భీమవరం జిల్లా పరిషత్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల సరళిని ఆన్‌లైన్‌లో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోందన్నారు. ఓటర్లు పెద్దఎత్తున తరలివచ్చి బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారన్నారు.జిల్లాలో మొత్తం 20 జడ్పీటీసీ స్థానాలకు గాను 67 మంది అభ్యర్థులు, మొత్తం 340 ఎంపీటీసీ స్థానాలకు గాను 744 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని అన్నారు. జిల్లా వ్యాప్తంగా 10,52,000 మంది ఓటర్లు వున్నారని, మొత్తం 1244 పోలింగ్ స్టేషన్లలో తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారన్నారు. జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా కొన్ని పోలింగ్ స్టేషన్లు నీట మునిగి ఓటర్లు వెళ్లడానికి ఇబ్బందికరంగా వున్న వాటిని గుర్తించి జిల్లా యంత్రాంగం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసిందన్నారు. వీటిలో అత్తిలి, తణుకు, మొగల్తూరు, వీరవాసరం, పెనుమంట్ర తదితర మండలాల్లోని 43 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి ప్రత్యామ్నాయ ప్రభుత్వ భవనాలను గుర్తించి సక్రమంగా పోలింగ్ జరిగేలా తక్షణ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈరోజు ఉదయం 11 గంటల సమయానికి జిల్లాలో సుమారు 30 శాతం పోలింగ్ నమోదైందన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం, పోలీసు యంత్రాంగం అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాయన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం పీవోలు, ఏపీవోలు, రూట్ ఆఫీసర్లు, జోనల్ ఆఫీసర్లు, ఆర్‌వోలతో కలిపి మొత్తం 8,000 మంది ఎన్నికల సిబ్బందిని నియమించామన్నారు. పోలీసు శాఖ కు సంబంధించి 942 మంది సిబ్బందిని నియమించామన్నారు. వీరిలో 19 స్ట్రైకింగ్ ఫోర్సులు, 13 రాపిడ్ స్ట్రైకింగ్ ఫోర్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

గిరిజన విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.

- విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్లు.

- టోల్ ఫ్రీ 1800-425-3369... వాట్సాప్ +91 9493368361 ద్వారా సమస్యలు తెలపవచ్చు.

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క

ములుగు నవంబర్ 05 నంది పత్రిక : గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. గిరిజన విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ పరిధిలోని విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం తదితర అంశాలపై ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి మంత్రి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గిరిజన విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో పాటు వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను అభినందించి ప్రోత్సహించాలని పేర్కొన్నారు.విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించాలని, మౌలిక సదుపాయాల నిర్వహణపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సకాలంలో గుర్తించి పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.అనంతరం ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి విద్యార్థుల సమస్యలను తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక టోల్ ఫ్రీ, వాట్సాప్ నంబర్ల సేవలను మంత్రి ప్రారంభించి, ఆయా నంబర్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరించారు.గురుకులాలు, గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు, వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులు తమ సమస్యలను 1800-425-3369 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి లేదా +91 9493368361 వాట్సాప్ నంబర్‌కు సందేశం పంపి తెలియజేయవచ్చని మంత్రి



తెలిపారు. సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునేందుకు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ, మంత్రి సూచనలకు అనుగుణంగా విద్యాసంస్థల పనితీరు, విద్యార్థుల సంక్షేమం, ఉపాధ్యాయుల బాధ్యతలు, మౌలిక సదుపాయాల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగా కళ్యాణి, డిప్యూటీ డైరెక్టర్లు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారులు, డిప్యూటీ ఎడ్యుకేషన్ అధికారులు, సహాయ గిరిజన అభివృద్ధి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ సంక్షేమ అధికారులు, ఐటీడీఏ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ అధికారి మృతి

అనంతపురం బ్యూరో చీఫ్ నవంబర్ 5 నంది పత్రిక కూడేరు మండలం కాడదారకుంటలో పోలింగ్ అధికారి మృతి చెందారు. ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న హరితగౌడ్‌కు గుండెపోటు వచ్చింది. దీంతో కూడేరు ఆస్పత్రికి తరలిస్తుండగా దారిలోనే మృతి చెందారు. హరితగౌడ్ రాయదుర్గం మండలంలో టీచర్‌గా పనిచేస్తున్నారు.



హోదా పక్కనపెట్టి.. సామాన్య ఓటరుగా క్యూలో నిలబడిన మంత్రి అచ్చెన్నాయుడు!

- ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనంగా కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగం

- ఓటు ముందు అందరూ సమానమే..

ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు

- ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తిమంతమైన ఆయుధం ఓటు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

- ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తలొగ్గకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలని పిలుపు



శ్రీకాకుళం బ్యూరో చీఫ్ నవంబర్ 5: నంది పత్రిక అధికారిక హోదా కంటే ప్రజాస్వామ్య విలువలే గొప్పవని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆచరణలో చాటిచెప్పారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో సామాన్య ఓటరుగా క్యూలో నిలబడి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రి అచ్చెన్నాయుడుతో పాటు ఆయన సతీమణి కింజరాపు విజయమాధవి, కుమారుడు కింజరాపు కృష్ణమోహన్ నాయుడు కూడా ఓటు వేశారు. మంత్రి హోదాలో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రత్యేక ప్రాధాన్యం ఆశించకుండా ఇతర ఓటర్లతో కలిసి క్యూలైన్‌లో నిలబడి తన వంతు వచ్చే వరకు వేచి ఉండటం ద్వారా ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడూ సమానమేనన్న సందేశాన్ని అచ్చెన్నాయుడు చాటిచెప్పారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడంలో సామాన్యుడైనా, ప్రజాప్రతినిధైనా అందరూ సమానమేనని తన చర్యతో నిరూపించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలే యజమానులు. ఓటు అనేది కేవలం గుర్తుపై వేసే ముద్ర కాదు.. ప్రజల భవిష్యత్తును, సమాజ గతిని నిర్ణయించే శక్తిమంతమైన ఆయుధం. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే పునాది. ప్రతి ఓటుకూ విలువ ఉంది. ఒక్క ఓటు కూడా ప్రజాతీర్పును మార్చగలదు అని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పండుగలాంటివని, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఎలాంటి ప్రలోభాలకు, బెదిరింపులకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయాలని సూచించారు. ఓటు వేయడం కేవలం రాజ్యాంగబద్ధమైన హక్కు మాత్రమే కాదని, సమాజ భవిష్యత్తు పట్ల ప్రతి పౌరుడికీ ఉన్న బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని, చైతన్యవంతమైన ఓటర్లే బలమైన ప్రజాస్వామ్యానికి పునాదులని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ప్రతి పౌరుడూ బాధ్యతాయుతంగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు.



పుష్కర ఘాట్ల మరమ్మతులు, నూతన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.



- ఘాట్లకు అనుసంధాన రహదారులు.. అవసరమైన భూసేకరణపై దృష్టి సారించాలి.

- భక్తుల సౌకర్యాలు, భద్రతకు ప్రాధాన్యమివ్వాలి.

- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

ములుగు నవంబర్ 05 నంది పత్రిక గోదావరి పుష్కరాలు2027 సందర్భంగా జిల్లాకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. పుష్కర ఘాట్లను సంసిద్ధం చేసేందుకు అవసరమైన మరమ్మతులు, నూతన పనుల ప్రతిపాదనల రూపకల్పనను వేగవంతం చేయాలని సూచించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి లెనిన్ వత్సల్ టోప్పో, జిల్లా అటవీ శాఖ అధికారి వికాస్ మీనా లతో కలిసి గోదావరి పుష్కరాల ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, మౌలిక సదుపాయాల కల్పన, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టైర్1, టైర్2, టైర్3 ప్రాతిపదికన మంగపేట, చుంచుపల్లి, రామన్నగూడెం పుష్కర ఘాట్లను సంసిద్ధం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా ఘాట్ల వద్ద ప్రస్తుతం ఉన్న సదుపాయాలను పరిశీలించి, అవసరమైన మరమ్మతులు, అదనపు నిర్మాణాలు, నూతన పనులను గుర్తించి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.పుష్కర ఘాట్ల వరకు భక్తులు సులభంగా చేరుకునేందుకు అనుసంధాన రహదారుల నిర్మాణం, అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. రహదారులకు అవసరమైన భూసేకరణ, భూముల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు వేగవంతం చేయాలని సూచించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఘాట్ల వద్ద స్వచ్ఛమైన తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, మహిళలకు దుస్తులు మార్చుకునే గదులు, విద్యుత్ దీపాలు తదితర సౌకర్యాల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, వ్యర్థాల సేకరణ, తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రవాణా, పార్కింగ్ ఏర్పాట్లపై సంబంధిత శాఖలు సమన్వయంతో ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల పార్కింగ్‌కు అనువైన స్థలాలను ముందుగానే గుర్తించాలని సూచించారు.ఘాట్ల వద్ద వైద్య శిబిరాలు, అత్యవసర వైద్య సేవలు, అంబులెన్స్‌లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా వైద్యారోగ్య శాఖ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, తమ పరిధిలో చేపట్టాల్సిన పనుల ప్రతిపాదనలను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ డే ఎంపికల్లో వరంగల్ గ్రూప్‌కు ప్రథమ స్థానం!

- అన్ని విభాగాల్లో సత్తా చాటిన వరంగల్ ఎన్సీసీ క్యాడెట్లు..

- జనవరి 26న ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకల్లో పాల్గొనేందుకు మరో ముందడుగు,

హన్మకొండ నవంబర్ 05 నంది పత్రిక న్యూఢిల్లీలో 2027 జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ఎన్సీసీ క్యాడెట్ల ఎంపిక ప్రక్రియలో వరంగల్ ఎన్సీసీ గ్రూప్ అద్భుత ప్రతిభ కనబరిచింది. హనుమకొండలోని ఎన్సీసీ వరంగల్ గ్రూప్ ప్రధాన కార్యాలయంలో గ్రూప్ కమాండర్ కల్నల్ రాజేష్ నాయర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్ గ్రూప్ (ఇంటర్ గ్రూప్) రిపబ్లిక్ డే ఎంపిక పోటీల్లో వరంగల్ గ్రూప్ అన్ని విభాగాల్లో ప్రథమ స్థానం సాధించింది.ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ జిల్లాలకు చెందిన ఎన్సీసీ క్యాడెట్లు ఈ పోటీల్లో ప్రతిభ చాటడంతో గ్రూప్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రూప్ కమాండర్ కల్నల్ రాజేష్ నాయర్ క్యాడెట్లను అభినందించి వారి ప్రదర్శనను కొనియాడారు. కఠోర శిక్షణ, క్రమశిక్షణ, వివిధ గ్రూప్ బెటాలియన్ల అధికారుల సమన్వయంతోనే ఈ అరుదైన విజయాన్ని సాధించగలిగామని ఆయన పేర్కొన్నారు. ఎన్సీసీ శిక్షణ ద్వారా భవిష్యత్తులో దేశానికి సేవలందించే ఆర్మీ యువ నాయకత్వం తయారవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఎంపికైన క్యాడెట్లు హైదరాబాద్‌లో తదుపరి స్థాయి శిక్షణ పొందనున్నారు. అనంతరం డిసెంబర్‌లో న్యూఢిల్లీకి వెళ్లి, జనవరి 26న నిర్వహించే గణతంత్ర వేడుకల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎన్సీసీ డైరెక్టరేట్ ఆధ్వర్యంలో పాల్గొనే అవకాశం పొందనున్నారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కల్నల్ రాహుల్ సింగ్, కల్నల్ ఎస్.ఎస్. రామదురై, లెఫ్టినెంట్ కల్నల్ రవి సునారే, 4వ ఎయిర్ వింగ్ బెటాలియన్ ఏవో వినోద్, కల్నల్ వినయ్, కల్నల్ సంతోష్ మెహర్, కల్నల్ భద్రం, గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ ఏవో వై. కవిత, సూపరింటెండెంట్ పుష్పీబాయి, ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల క్యాడెట్లు, వివిధ బెటాలియన్ల అధికారులు, ఎన్సీసీ శిక్షణ సిబ్బంది, గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పరకాల డివిజన్ లో కాంగ్రెస్ టీఆర్ఎస్ ముమ్మరంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నమోదు ప్రచారం

- గతంలో లాగా క్యాడర్లో కానరాన్ని ఉత్సాహం

- ఓటు నమోదు చేసేందుకు ఉత్సాహం చూపని గ్రాడ్యుయేట్లు,

పరకాల నవంబర్ 05 నంది పత్రిక పరకాల రెవెన్యూ డివిజన్ తో పాటు నియోజకవర్గంలో పరిధిలోని పట్టణాలు మండలాలు గ్రామాలలో వరంగల్ ఖమ్మం నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం డిగ్రీ పూర్తి అయినవారిని ఓటరుగా నమోదు చేసేందుకు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు ముమ్మరంగా గ్రామాలలో పర్యటిస్తూ గ్రాడ్యుయేట్ అభ్యర్థులను చదివిన డిగ్రీ సర్టిఫికెట్లు అందజేసినట్లయితే కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు జిరాక్సు ఇస్తే ఉచితంగా నమోదు చేస్తామని ప్రచారం చేసుకుంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హనంకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇన్నిగాల వెంకటరామిరెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుండి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి వరంగల్ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరులు గ్రామాలలో పర్యటిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఉద్యోగాలు కల్పించలేదని ప్రచారం నిర్వహి స్తుండగా అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను మద్దతు ప్రకటించాలని కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.



రాహుల్ ర్యాలీకి గైర్హాజరు: మేనమామ పెద్దకర్మకు వెళ్లినా యూత్ కాంగ్రెస్ నేతపై వేటు!

కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ చర్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న రాహుల్ గాంధీ పాల్గొన్న ఇండియా కూటమి ర్యాలీకి హాజరుకాని వారిపై యూత్ కాంగ్రెస్ నాయకత్వం కఠినంగా వ్యవహరించింది. దేశవ్యాప్తంగా సుమారు 200 మంది యూత్ కాంగ్రెస్ సభ్యులను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే, మేనమామ పెద్దకర్మకు హాజరైనందుకు తనను సస్పెండ్ చేయడంపై ఓ యువజన నాయకుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేయడం ఈ వ్యవహారానికి కేంద్ర బిందువుగా మారింది.

వివరాల్లోకి వెళితే.. యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న రోహిత్ రజోరియా, తన మేనమామ మరణానంతర కర్మకాండల (తెర్వి) కారణంగా రాహుల్ ర్యాలీకి హాజరుకాలేదు. ఈ విషయం గురించి తాను ముందుగానే పార్టీ నాయకత్వానికి సమాచారం ఇచ్చానని, అందుకు సంబంధించిన కార్డును కూడా చూపించానని ఆయన తెలిపారు. అయినప్పటికీ, కనీసం వివరణ కోరకుండా తనను ఏకపక్షంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. గత 15 ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్నానని, అనేకసార్లు పార్టీ నిరసనల్లో పాల్గొని కేసులు, జైలు జీవితం కూడా అనుభవించానని, అయినా తన సేవలను గుర్తించకపోవడం బాధాకరమని అన్నారు.యూత్ కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి సభ్యులందరూ ఈ ర్యాలీకి తప్పనిసరిగా హాజరుకావాలని పార్టీ ముందుగానే ఆదేశాలు జారీ చేసింది. హాజరును ట్రాక్ చేసేందుకు బార్‌కోడ్ స్కానర్లు, "విత్ ఐవైసీ" (ఔట్‌ష్ట x̄జ) అనే ప్రత్యేక యాప్‌ను ఉపయోగించారు. సుమారు 15,000 మంది కార్యకర్తలు వచ్చారని నాయకులు చెబుతున్నా, సాంకేతిక సమస్యలు, కనెక్టివిటీ లోపాల వల్ల కేవలం 2,831 మంది మాత్రమే డిజిటల్‌గా రిజిస్టర్ చేసుకున్నట్లు తెలిసింది. చాలామంది ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ర్యాలీకి గైర్హాజరయ్యారు.

రాష్ట్రాల వారీగా సస్పెన్షన్లు.. ర్యాలీకి హాజరుకాని వారిపై చేపట్టిన చర్యల్లో భాగంగా మధ్యప్రదేశ్‌లో 60 మంది, గుజరాత్‌లో 49, పశ్చిమ బెంగాల్‌లో 26, తెలంగాణలో 14, ఉత్తరప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్‌లలో చెరో 13, హర్యానాలో 10 మందిని సస్పెండ్ చేశారు.

ఎన్నికల విధుల్లో పోలింగ్ అధికారి హరిత మృతిపట్ల సీఎం చంద్రబాబు విచారం

అమరావతి, బ్యూరో చీఫ్ నవంబర్ 5: నంది పత్రిక



అనంతపురం జిల్లా కూడేరు మండలం కాడదారకుంట పోలింగ్ కేంద్రంలో ఎన్నికల విధులు నిర్వహిస్తూ అస్వస్థతకు గురై పోలింగ్ అధికారి హరిత మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విచారం వ్యక్తం చేశారు. హరిత (58) అనంతపురం జిల్లా డి.హీరాహాల్ మండలం పూలకుర్తి గ్రామంలోని ఎంపీయూపీ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఎన్నికల విధుల్లో భాగంగా ఆమె కూడేరు మండలం కాడదారకుంట పోలింగ్ కేంద్రంలో విధులకు హాజరయ్యారు. ఈ క్రమంలో శ్వాస సంబంధిత సమస్య తలెత్తడంతో పోలింగ్ కేంద్రంలో అందుబాటులో ఉన్న వైద్య బృందం వెంటనే ఆమెను కూడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ అత్యవసర వైద్య చికిత్స అందించినప్పటికీ గురువారం మధ్యాహ్నం 12.50 గంటలకు ఆమె మరణించారు. హరిత మృతి పట్ల ముఖ్యమంత్రి ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. హరిత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

పోలీస్ స్టేషన్లకు పైసల్లేవ్!

- 9 నెలలుగా మెయింటెనెన్స్ నిధులు బంద్..

- నిర్వహణకు నిధుల కొరతతో పోలీసుల అవస్థలు,



హైదరాబాద్ నవంబర్ 05నంది పత్రిక

రాష్ట్ర రాజధానిలోని పోలీస్ స్టేషన్ల నిర్వహణకు నిధుల కొరత తీవ్ర సమస్యగా మారింది. గత తొమ్మిది నెలలుగా ప్రభుత్వం మెయింటెనెన్స్ నిధులు విడుదల చేయకపోవడంతో పోలీస్ స్టేషన్లలో కనీస సౌకర్యాల కల్పన కూడా కష్టంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్దే హోంశాఖ ఉన్నప్పటికీ పోలీస్ స్టేషన్ల నిర్వహణకు అవసరమైన నిధులు విడుదల కాకపోవడం చర్చనీయాంశంగా మారింది.తాగునీటి అవసరాలు తీర్చుకోవడానికి కూడా పోలీసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సమాచారం. నీటి ట్యాంకర్ల కోసం ఒక్కోసారి రూ.1,100 వరకు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. స్టేషనరీ కొనుగోలు, వాహనాల మరమ్మతులు, పెట్రోల్, డీజిల్ ఖర్చులకు నిధులు లేక సిబ్బంది అవస్థలు పడుతున్నట్లు తెలుస్తోంది. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదులతో వచ్చే ప్రజలకు కనీసం మంచినీరు అందించలేని దుస్థితి నెలకొందనే విమర్శలు వినిపిస్తున్నాయి.స్థానిక నేతలు, ఫిర్యాదుదారుల నుంచి వసూళ్ల ఆరోపణలుస్టేషన్ల నిర్వహణ కోసం స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలు, ఫిర్యాదు దారుల నుంచి డబ్బులు సమీకరి స్తున్నారనే ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి. అధికారి కంగా రావాల్సిన నిర్వహణ నిధు లు అందకపోవడంతో ప్రత్యా మ్నాయ మార్గాలను ఆశ్ర యిం చాల్సి వస్తోందని సిబ్బంది వాపో తున్నట్లు సమాచారం. గతంలో ఒక్కో హైదరాబాద్ పోలీస్ స్టేషన్‌కు నెలకు రూ.75 వేల చొప్పున నిర్వహణ నిధులు అందేవి. అయితే తొమ్మిది నెలలుగా అవి నిలిచిపోవడంతో స్టేషన్ల రోజువారీ కార్యకలాపాలపై ప్రభావం పడుతోందని అధికారులు చెబుతున్నట్లు తెలుస్తోంది.

నేర పరిశోధనపైనా ప్రభావం! నిధుల కొరత కేవలం స్టేషన్ల నిర్వహణకే పరిమితం కాకుండా నేర పరిశోధన, పెట్రోలింగ్ వంటి కీలక విధులపైనా ప్రభావం చూపే ప్రమాదం ఉందని పోలీసు వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నాయి. ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేసే పోలీసు వ్యవస్థకు కనీస నిర్వహణ నిధులు కూడా అందకపోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ప్రభుత్వం వెంటనే స్పం దించి తొమ్మిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెయింటెనెన్స్ నిధులను విడుదలచేయాలనిపోలీసుసిబ్బందివిజ్ఞప్తి చేస్తున్నారు.

అనుమానంతో భార్యను బలితీసుకున్న భర్త!

- కుర్చీకి కట్టేసి నిప్పంటించి దారుణ హత్య.. ఇద్దరు పిల్లలతో పరారీ,

- ఉత్తరప్రదేశ్‌లోని కన్నౌజ్ జిల్లాలో అమానుష ఘటన..

- వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో ఘాతుకం,



కన్నౌజ్ నవంబర్ 05 నంది పత్రిక

ఉత్తర(ప్రదేశ్‌లోని కన్నౌజ్ జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానం పెంచుకున్న ఓ భర్త, ఆమెను కుర్చీకి కట్టేసి నిప్పంటించి హత్య చేసినట్లు సమాచారం. చిబ్రమౌ పోలీస్ స్టేషన్ పరిధిలోని జగత్‌పూర్ గ్రామంలో ఈ అమానుష ఘటన వెలుగుచూసింది.జగత్‌పూర్ గ్రామానికి చెందిన సుఖ్బీర్ సింగ్ అలియాస్ మోను (35)కు సోనమ్‌తో 11 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. మోను హర్యానాలోని హిసార్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తుండగా, సోనమ్ ఇద్దరు పిల్లలతో కలిసి స్వగ్రామంలోనే నివసిస్తోంది.ఇటీవల మోను గ్రామానికి తిరిగి వచ్చిన సమయంలో భార్య సోనమ్ ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడుతుండటాన్ని గమనించాడు. దీంతో ఆమెకు వివాహేతర సంబంధం ఉందనే అనుమానం పెంచుకున్నాడు. ఈ విషయమై భార్యాభర్తల మధ్య కొద్దిరోజులుగా తరచూ గొడవలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో తీవ్ర ఆగ్రహానికి గురైన మోను, సోనమ్‌ను కుర్చీకి కట్టేసి నిప్పంటించినట్లు సమాచారం. అనంతరం తన ఇద్దరు పిల్లలను వెంట తీసుకొని అక్కడి నుంచి పరారయ్యాడు.స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలను పూర్తిగా ఆర్పేందుకు సుమారు గంటన్నర సమయం పట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో సోనమ్ పూర్తిగా కాలిపోయి, ఎముకలు మాత్రమే మిగిలినట్లు సమాచారం. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుడి ఆచూకీ, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై విచారణ కొనసాగుతోంది.

ఫైనాన్స్ అక్రమాలపై ఉక్కుపాదం

- మల్కాజిగిరి సీపీ సుమతి,

- హెచ్చరిక అక్రమ ఫైనాన్స్, అధిక వడ్డీల వసూళ్లపై కఠిన చర్యలు

రుణాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు,

- ఎస్ఓటీ పోలీసుల అదుపులో మరో నలుగురు

- నిందితులు రెండు కార్లు, 12 మొబైల్ ఫోన్లు స్వాధీనం

- 25 ప్రామిసరీ నోట్లు, 22 ఖాళీ చెక్కులు సీజ్ మరో నలుగురు నిందితుల కోసం గాలింపు,



హైదరాబాద్, నవంబర్ 05 నంది పత్రిక

అక్రమ ఫైనాన్స్ కార్యకలాపాలకు పాల్పడుతూ, అధిక వడ్డీల పేరుతో ప్రజలను వేధించే ముఠాలపై ఉక్కుపాదం మోపుతామని మల్కాజ్ గిరి పోలీస్ కమిషనర్ సుమతి స్పష్టం చేశారు. రుణాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేయడం, అధిక వడ్డీలు వసూలు చేయడం, డబ్బుల కోసం బెదిరింపులకు పాల్పడటం వంటి చర్యలను ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అక్రమ ఫైనాన్స్ ముఠా గుట్టురట్టు అక్రమ ఫైనాన్స్, రుణాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాపై ఎస్ఓటీ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. ఈ క్రమంలో గురువారం మరో నలుగురు నింది తులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి అక్రమ ఫైనాన్స్ కార్యకలాపాలకు సంబం ధించినట్లు భావిస్తున్న పలు కీలక పత్రాలు, వాహనాలు, నగదును స్వాధీనం చేసు కున్నారు. నిందితుల నుంచి రెండు కార్లు, 12 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితోపాటు 25 ప్రామిసరీ నోట్లు, 22 ఖాళీ చెక్కులు, రెండు సేల్ డీడ్లను సీజ్ చేశారు. అలాగే రూ. 47,690 నగదు, రెండు పట్టాదారు పాస్ పుస్తకాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ సుమతి వివరించారు. రుణాల పేరుతో ప్రజల నుంచి పత్రాలు, చెక్కులు తీసుకుని వాటిని ఏ విధంగా ఉపయోగించారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం ఏడుగురి అరెస్ట్ ఈ ముఠాకు సంబంధించి అక్టోబర్ 26న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా మరో నలుగురిని అదుపులోకి తీసుకోవడంతో ఇప్పటివరకు అర స్టయిన వారి సంఖ్య ఏడుకు చేరింది. ఈ వ్యవహారంలో మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నట్లు సీపీ వెల్లడించారు. వారి ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అక్రమ ఫైనాన్స్ సంస్థలు, వ్యక్తుల వద్ద రుణాలు తీసుకునే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచి స్తున్నారు. అధిక వడ్డీల పేరుతో వేధింపులకు గురిచేసినా, రుణాల వసూళ్ల కోసం బెదిరింపులకు పాల్పడినా పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు. ఖాళీ ప్రామిసరీ నోట్లు, సంతకం చేసిన ఖాళీ చెక్కులు, ఆస్తులకు సంబంధించిన పత్రాలను అప్పగించే విషయంలో జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. అక్రమ ఫైనాన్స్ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా కొనసాగు తుందని సీపీ సుమతి స్పష్టం చేశారు. పరారీలో ఉన్న మరో నలుగురు నిందితులను పట్టుకునేందుకు గాలింపు కొనసాగుతోందని తెలిపారు.

వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుకకు ప్రముఖుల సందడి,

- ఒకే వేదికపై తమిళనాడు సీఎం విజయ్, కేటీఆర్, వైఎస్ జగన్..



చెన్నై నవంబర్ 05 నంది పత్రిక వైఎస్ అనిల్ కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఒకే వేదికపై ముగ్గురు ప్రముఖ రాజకీయ నాయకులు కనిపించడంతో వివాహ వేడుక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వారు పరస్పరం పలకరించుకోవడం, ఆత్మీయంగా ముచ్చటించుకోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తించింది.

హైదరాబాద్ లో పద్మశాలీల భవనానికి రూ.5 కోట్లు మంజూరు

- మంజూరు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం,

- పద్మశాలి సంఘం నాయకులకు పత్రాలను అందజేసిన పొన్నం ప్రభాకర్, వి.హనుమంతరావు,



హైదరాబాద్, నవంబర్ 05 నంది పత్రిక హైదరాబాద్ లోని కోకాపేటలో పద్మశాలి సామాజిక వర్గానికి కే టాయించిన స్థలంలో భవన నిర్మాణం కొరకు రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాన ని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ గుండు సుధారాణి అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని వెనుకబడిన కులాల అభివృద్ధి సంక్షేమం లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని బీసీ వర్గాల అభ్యున్నతి కొరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం వివిధ కుల సంఘాల భవన నిర్మాణాల కొరకు అక్టో బర్ 29న జీవో నెంబర్ 14ను విడుదల చేసిన సందర్భంలో హైదరాబాద్ లోని కోకాపేటలో పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన స్థలంలో భవనాన్ని నిర్మించడానికి గాను రూ.5 కోట్లలను మంజూరు చేస్తూ దీనికి సంబంధించిన పత్రా లను గురువారం హైదరాబాదులో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి.హ నుమంతరావు పద్మశాలి సంఘ నాయకులకు అందించారు.ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ బీసీ వర్గాల కు అండగా ఉంటున్నారని అన్నారు. బీసీ కుల సంఘాల భవన నిర్మాణాల కొరకు అక్టోబర్ 29 న జీవో నెంబర్ 14 ను విడుదల చేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తె లియజేస్తున్నానని అన్నారు. అందులో భాగంగా మా పద్మశాలి సామాజిక వర్గానికి భవన నిర్మాణం కొరకు నిధులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంజూరు పత్రాలను అందించిన బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ శాఖ రాష్ట్ర ప్రభుత్వ సల హాదారు వి. హనుమంతరావులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్, రాష్ట్ర చేనేత కార్పొరేష న్ చైర్మన్ వెంకటరమణ, అఖిలభారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, ఉపాధ్యక్షు లుగుండు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథం, రాష్ట్ర అధ్యక్షులు కమర్తపు మురళి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుంటుక రూప లతోపాటు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

యూపీఐ చార్జీలు అవివేక నిర్ణయం!



ఎలక్ట్రానిక్ లావాదేవీలపై రుసుము (ఎండీఆర్) విధించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించి, చట్ట సవరణ చేసింది. రూ. 2,000 లోపు యూపీఐ లావాదేవీలు ఉచితమేనని, అంతకంటే ఎక్కువ మొత్తం ఉన్న లావాదేవీలపై వ్యాపారుల నుంచి 0.25 నుంచి 0.5శాతం వరకు రుసుము ఉంటుందని ప్రభుత్వం ప్రకటించింది. వ్యాపారుల అభ్యర్థన మేరకు దీని అమలును వాయిదా వేసినప్పటికీ, దీపావళి అనంతరం మరో నోటిఫికేషన్ ద్వారా రుసుము వసూళ్లను ఆరంభించబోతున్నది. ఈ లావాదేవీల నిర్వహణకు ప్రభుత్వానికి అయ్యే ఖర్చు కంటే సమాజానికి చేకూరే ఆర్థిక ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నందున, యూపీఐని పూర్తిగా ఉచితంగానే కొనసాగించాలి.యూపీఐ చెల్లింపు నిబంధనలలో ఈ మార్పునకు ప్రభుత్వం పేర్కొన్న కారణం దానికి అయ్యే ఖర్చులు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనామిక్ రీసెర్చ్ (ఎన్‌సీఏఈఆర్), డిపార్ట్‌మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డీపీఐఐటీ) గణాంకాల ప్రకారం భారతదేశ జీడీపీలో లాజిస్టిక్స్ ఖర్చు 201213లో 8.8 నుంచి 10శాతంగా ఉండగా, 202122 నాటికి అది 7.8 నుంచి 8.9శాతానికి తగ్గింది. నగదు రహిత లావాదేవీలు ఈ ఖర్చులను తగ్గించడంలో కీలకపాత్ర పోషించాయి. ఫాస్టాగ్ రాకతో టోల్ గేట్ల వద్ద గంటల తరబడి నిలిచిపోయే వాహనాల సమయం, ఇంధనం భారీగా ఆదా అయ్యింది. డ్రైవర్లకు దారి ఖర్చులు, ఇంధనంమరమ్మతుల కోసం తక్షణమే యూపీఐ ద్వారా నగదు బదిలీ జరగడం వల్ల రవాణాలో నగదు దొంగతనాలు తగ్గాయి. ఈకామర్స్ రంగంలో క్యాష్ ఆన్ డెలివరీ వల్ల రిటర్న్ రేట్లు, నగదు ప్రాసెసింగ్ ఖర్చులు ఎక్కువగా ఉండేవి. యూపీఐ చెల్లింపులు ఈ సైకిల్‌ను సెకన్లలోకి మార్చాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్‌టైమ్ డిజిటల్ లావాదేవీల పరిమాణంలో దాదాపు 49శాతం వాటా భారతదేశ యూపీఐదే. లావాదేవీలను వేగవంతం చేసి, వ్యయాలను తగ్గించడంలో ఉచిత యూపీఐ కీలకపాత్ర పోషించింది.జీరో చార్జీలు, క్యూఆర్ కోడ్ సౌలభ్యం వల్ల వీధి వ్యాపారుల నుంచి పెద్ద షోరూమ్‌ల వరకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలోకి వచ్చాయి. సాధారణ వినియోగదారులు నిత్యజీవితంలో చిల్లర సమస్యలు లేకుండా రూపాయి నుంచి వేల రూపాయల వరకు ఉచితంగా, నేరుగా బ్యాంకు ఖాతా నుంచి సురక్షితంగా చెల్లింపులు చేయగలుగుతున్నారు. బ్యాంకులు భౌతిక నగదు నిర్వహణ, ఏటీఎంలు, బ్రాంచ్ కౌంటర్లలో రద్దీ గణనీయంగా తగ్గింది.వీసా, మాస్టర్‌కార్డ్ లాంటి బహుళజాతి సంస్థల నెట్‌వర్క్‌ల ద్వారా జరిగే లావాదేవీలపై భారీ మొత్తంలో రాయల్టీ, ప్రాసెసింగ్ ఫీజులు విదేశాలకు తరలిపోయేవి. ఎన్‌పీసీఐ ప్రవేశపెట్టిన దేశీయ యూపీఐ, రూపే వ్యవస్థల వల్ల వేల కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం దేశంలోనే నిలిచిపోయింది. యూపీఐపై చార్జీలు విధిస్తే విదేశీ కార్డు కంపెనీలకు మళ్లీ మార్కెట్‌లోకి ప్రవేశించే అవకాశం దొరుకుతుంది. ప్రస్తుతం జీరోఎండీఆర్ విధానం భారత డిజిటల్ సార్వభౌమాధికారానికి రక్షణ కవచంగా పనిచేస్తోంది.యూపీఐ వ్యవస్థ నిర్వహణ కోసం 202627 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం కేటాయించింది కేవలం రూ.2,000 కోట్లు మాత్రమే. యూపీఐ వల్ల బ్యాంకుల నిర్వహణ ఖర్చులు తగ్గి, లాభాలు పెరిగాయి. ఒకవేళ ప్రజలు మళ్లీ నగదు వినియోగానికి మొగ్గు చూపితే, కరెన్సీ నోట్ల ముద్రణకు, పాడైన నోట్ల నిర్వహణ వ్యయాలు రిజర్వ్ బ్యాంకు భరించాల్సి వస్తుంది. దీనివల్ల ఆర్బీఐ లాభాలు తగ్గి, కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేసే వార్షిక డివిడెండ్ గణనీయంగా తగ్గుతుంది. ఫలితంగా ప్రభుత్వ ఖజానాకే నేరుగా నష్టం వాటిల్లుతుంది. లావాదేవీల నిర్వహణ వ్యయం పెరిగితే చిన్న వ్యాపారులు తీవ్రంగా నష్టపోతారు. ఇది దేశంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' (సులభతర వాణిజ్యం) ప్రక్రియకు ఆటంకం కలిగిస్తుంది. ప్రస్తుతం తగ్గుముఖం పడుతున్న రవాణా, లాజిస్టిక్స్ నిర్వహణ వ్యయాలు తిరిగి పెరిగే ప్రమాదం ఉంది. తయారీ, విక్రయ వ్యయాలు స్వల్పంగా పెరిగినా, అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తుల ధరల పోటీతత్వానికి స్వల్పంగానైనా నష్టం వాటిల్లుతుంది. 202526లో కరెన్సీ నోట్ల ముద్రణకే ఆర్బీఐ రూ.4,875 కోట్లు వెచ్చించింది. డిజిటల్ చెల్లింపుల వల్ల నోట్ల ముద్రణ, రవాణా, భద్రత వ్యయాలు భారీగా ఆదా అవుతున్నాయి. వ్యాపారాలు వేగవంతం కావడం వల్ల పరోక్షంగా పన్నుల ఆదాయం పెరుగుతోంది. ప్రభుత్వ ఖజానా కోణంలో చూసినా యూపీఐపై రుసుములు విధించడం ఏ మాత్రం వివేకవంతమైన నిర్ణయం కాదు. భారత ఆర్థిక వ్యవస్థను క్రమంగా 'తక్కువ నగదు', తుదిగా 'నగదు రహిత' వ్యవస్థగా మార్చాలన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయానికి కూడా ఈ చర్య పూర్తిగా విరుద్ధం.

దేశవ్యాప్తంగా వందే భారత్ హవా..

నిండిపోతున్న సీట్లు, స్లీపర్లకు ఫుల్ డిమాండ్

దేశంలో ప్రవేశపెట్టిన సెమీ-హై-స్పీడ్ రైళ్లు వందే భారత్ సర్వీసులకు ప్రయాణికుల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ రైళ్ల ఆక్యుపెన్సీ గణాంకాలు వాటి విజయాన్ని స్పష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా, తిరువనంతపురం సెంట్రల్-మంగళూరు సెంట్రల్ మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఏకంగా 189.35% ఆక్యుపెన్సీతో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచి సరికొత్త రికార్డు సృష్టించింది.రైల్వే బోర్డు అధికారి వెల్లడించిన వివరాల ప్రకారం, దేశవ్యాప్తంగా నడుస్తున్న అన్ని వందే భారత్ చైర్ కార్ సర్వీసుల్లో కలిపి సగటు ఆక్యుపెన్సీ 99.10%గా నమోదైంది. జనవరి 2026లో ప్రారంభమైన తొలి వందే భారత్ స్లీపర్ రైలు (హౌరా-కామాఖ్య) కూడా ప్రయాణికులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ రైలులో ఏకంగా 114.54% ఆక్యుపెన్సీ నమోదైనట్లు ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తన కథనంలో పేర్కొంది.

రికార్డు స్థాయిలో ఆక్యుపెన్సీ వివరాలు:

ఆక్యుపెన్సీలో రికార్డు సృష్టించిన తిరువనంతపురం-మంగళూరు రూట్‌లో, తిరువనంతపురం నుంచి మంగళూరు వెళ్లే రైలు (20632) 189.35% ఆక్యుపెన్సీ నమోదు చేయగా, మంగళూరు నుంచి తిరువనంతపురం వచ్చే రైలు (20631) 174.77% ఆక్యుపెన్సీ సాధించింది. 100% కంటే ఎక్కువ ఆక్యుపెన్సీ ఉండటం అంటే, అందుబాటులో ఉన్న సీట్ల కంటే ఎక్కువ మంది ప్రయాణికులు వెయిటింగ్ లిస్ట్‌లో ఉండి ప్రయాణించడానికి సిద్ధంగా ఉన్నారని అర్థం. ఇది ఈ రూట్లలో డిమాండ్ ఏ స్థాయిలో ఉందో సూచిస్తోంది.అదేవిధంగా, ఢిల్లీ-వారణాసి మధ్య నడిచే రెండు జతల వందే భారత్ చైర్ కార్ సర్వీసులు కూడా 114% నుంచి 117% పైగా ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయి.

కొత్తగా స్లీపర్ సర్వీసులు:

వందే భారత్ రైళ్లకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ మరిన్ని స్లీపర్ సర్వీసులను ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతోంది. కర్ణాటకకు రెండో వందే భారత్ స్లీపర్ రైలును కేటాయించినట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఇటీవల ప్రకటించారు. ఈ రైలు బెంగళూరు నుంచి హుబ్బళ్లి మీదుగా ముంబై వరకు నడవనుంది.

భారీగా పెరిగిన బంగారం ధర

(ఇంటర్నెట్ డెస్క్ బంగారం ధరలు గురువారం ఉదయం ఒక్కసారిగా భారీగా పెరిగాయి. పసిడి కొనుగోలుదారులకు షాకిస్తూ, 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధరపై ఏకంగా రూ. 2,900 మేర పెరుగుదల నమోదైంది. బుధవారం రూ. 1,39,910గా ఉన్న ధర, నేటి ఉదయానికి రూ. 1,42,8105 .

తాజా మార్కెట్ గణాంకాల ప్రకారం, హైదరాబాద్ బులియన్ మార్కెట్లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 1,30,910గా నమోదైంది. అదేవిధంగా, 18 క్యారెట్ల బంగారం ధర రూ. 1,07,110 వద్ద కొనసాగుతోంది. తెలుగు రా(ష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, తిరుపతి, కాకినాడలలోనూ ఇవే ధరలు అమలవుతున్నాయి.

దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో సైతం పసిడి ధరలు దాదాపు ఇదే స్థాయిలో ఉన్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1,42,960గా ఉండగా, చెన్నైలో రూ. 1,42,920గా నమోదైంది.

మురిసిన మార్కెట్లు.. మదుపర్లకు రూ.8 లక్షల కోట్ల లాభం!

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. అంతర్జాతీయ పరిణామాలు అనుకూలంగా మారడం, భౌగోళిక ఉద్రిక్తతలు తగ్గవచ్చన్న ఆశలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్లు, కంపెనీల త్రైమాసిక ఫలితాలపై సానుకూల అంచనాలు మార్కెట్లకు ఊపునిచ్చాయి. బ్యాంకింగ్, ఆటోమొబైల్, ఆర్థిక సేవలు, రియల్టీ రంగాల షేర్లలో కొనుగోళ్లు వెల్లువెత్తడంతో సూచీలు దూసుకెళ్లాయి.బీఎస్ఈ సెన్సెక్స్ 2,008.61 పాయింట్లు (2.60 శాతం) లాభపడి 79,310.01 వద్ద ముగిసింది. ఉదయం 78,910.94 వద్ద ప్రారంభమైన సూచీ.. ఓ దశలో 79,470.03 గరిష్ఠ స్థాయిని తాకింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 576 పాయింట్లు (2.40 శాతం) పెరిగి 24,536.60 వద్ద స్థిరపడింది. ఇంట్రాడేలో 24,579.90 గరిష్ఠాన్ని నమోదు చేసింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలోని నమోదిత సంస్థల మార్కెట్ విలువ ఏకంగా రూ.8 లక్షల కోట్లకు పైగా పెరగడం విశేషం.

బ్యాంకింగ్, ఆటో షేర్లలో జోరు

సెన్సెక్స్‌లోని ప్రధాన షేర్లలో బజాజ్ ఫైనాన్స్ అత్యధికంగా 7.77 శాతం లాభపడింది. ఇండిగో 5.80 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 5.29 శాతం, మారుతి సుజుకి 5.28 శాతం, మహీంద్రా అండ్ మహీంద్రా 5.15 శాతం చొప్పున పెరిగాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఏషియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లూ లాభాల్లో ముగిశాయి.అయితే ఎన్టీపీసీ 1.65 శాతం నష్టపోయి సెన్సెక్స్‌లో అత్యధికంగా పడిపోయిన షేర్‌గా నిలిచింది. భారత్ ఎలక్ట్రానిక్స్, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్, ఐటీసీ, భారతి ఎయిర్‌టెల్ స్వల్ప నష్టాలను చవిచూశాయి. రంగాల వారీగా చూస్తే నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎక్స్-బ్యాంక్ 4.24 శాతం, నిఫ్టీ ఆటో 4.14 శాతం, ఫైనాన్షియల్ సర్వీసెస్ 25/50 సూచీ 3.97 శాతం

బిజినెస్

రూపాయికి రెక్కలు, చమురుకు బ్రేకులు

అమెరికా ఎన్నికల ఫలితాలతో భారత్‌కు ఊరట!



అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల పరిణామాలతో భారత ఆర్థిక వ్యవస్థకు ఊరట లభించింది. అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాల నేపథ్యంలో భారత రూపాయి వరుసగా ఐదో రోజు కూడా లాభపడింది. అదే సమయంలో ముడి చమురు ధరలు భారీగా పతనమయ్యాయి. నేడు డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 29 పైసలు బలపడి 94.35 వద్ద ట్రేడింగ్ ప్రారంభించింది. నిన్న ముగింపు ధర 94.64గా ఉంది. మరోవైపు, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు నాలుగో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. బ్రెంట్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్‌కు 1.16 డాలర్లు తగ్గి 93.46 డాలర్లకు చేరింది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ (డబ్ల్యూటీఐ) ధర కూడా 1.47 డాలర్లు పడిపోయి 86.65 డాలర్ల వద్ద నిలిచింది. ఈ వారంలో ఇప్పటివరకు చమురు ధరలు దాదాపు 16 శాతం మేర తగ్గడం గమనార్హం.అమెరికా మధ్యంతర ఎన్నికల్లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పార్టీకి ఎదురుదెబ్బ తగలడమే ఈ పరిణామాలకు ప్రధాన కారణం. కాంగ్రెస్‌లోని ఉభయ సభల్లోనూ డెమోక్రాట్లు విజయం సాధించడంతో ఇరాన్‌పై యుద్ధం విషయంలో ట్రంప్ దూకుడుకు కళ్లెం పడవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి వెళ్లకుండా, చర్చల ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు ట్రంప్‌పై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. ఇరాన్‌పై దాడి చేసే ఆలోచన ప్రస్తుతానికి లేదని స్వయంగా ట్రంప్ ప్రకటించడం కూడా మార్కెట్లకు ఊరటనిచ్చింది.

బ్లింకిట్ అంబులెన్స్ బుకింగ్‌లో కొత్త రూల్.. అత్యవసరం కాని ప్రయాణానికి రూ.2,500!



క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ తన అంబులెన్స్ సేవల్లో కీలక మార్పు చేసింది. అత్యవసర వైద్య పరిస్థితుల్లో రోగులను తరలించేందుకు అందించే అంబులెన్స్ సేవలు ఉచితంగానే కొనసాగుతాయని ప్రకటించింది. అయితే అత్యవసరం కాని ప్రయాణాలకు ఇకపై రూ.2,500 ఫ్లాట్ ఫీజు వసూలు చేయనుంది. అంబులెన్స్‌లు సాధారణ అవసరాలకు కాకుండా.. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి అందుబాటులో ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంస్థ వెల్లడించింది. ఎటర్నల్ వ్యవస్థాపకుడు దీపిందర్ గోయల్ గురువారం ఈ మార్పును ప్రకటించారు. డాక్టర్ సంప్రదింపులు, సాధారణ వైద్య పరీక్షలు, ఆసుపత్రికి వెళ్లడం, ఆసుపత్రి నుంచి ఇంటికి రావడం వంటి అత్యవసరం కాని అవసరాలకు కూడా అంబులెన్స్‌లను వినియోగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి ప్రయాణాలకు సాధారణ వాహనాలు లేదా ప్రైవేటు రవాణా సేవలను ఉపయోగించుకోవచ్చని పేర్కొన్నారు. గత రెండే ళ్లలో బ్లింకిట్ అంబులెన్స్ సేవల ద్వారా మొత్తం 42 వేల కేసులకు స్పందించామని గోయల్ వెల్లడించారు. వీటిలో దాదాపు 20 వేల అత్యవసర కేసులు ఉన్నాయని తెలిపారు. ఇప్పటివరకు ఏ ఒక్కరి నుంచీ ఎలాంటి ఛార్జీ వసూ లు చేయలేదని, అత్యవసర సేవలను భవిష్యత్తులోనూ ఉచితంగానే కొనసా గిస్తామని స్పష్టం చేశారు. అయితే, రోగులకు సంబంధించి అన్ని రకాల ప్రయా ణాలకు ఉచిత సేవ అందుబాటులో ఉండటంతో సాధారణ అవసరాల కోసం అంబులెన్స్ బుకింగ్‌లు పెరుగుతున్నాయని సంస్థ గుర్తించింది. ఇలాంటి బుకింగ్‌ల వల్ల వైద్య సిబ్బంది, అత్యవసర పరికరాలతో సిద్ధంగా ఉండే అంబు లెన్స్‌లు ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారికి అందుబాటులో లేకుండా పోతున్నా యని గోయల్ వివరించారు. కొత్త విధానం ప్రకారం అత్యవసర తరలింపులకు ఎలాంటి రుసుము ఉండదు. అత్యవసరం కాని ప్రయాణాలకు మాత్రం సేవ పూర్తయిన తర్వాత రూ.2,500 చెల్లించాలి. ప్రైవేటు అంబులెన్స్‌లు వసూలు చేసే ఛార్జీలకు దగ్గరగానే ఈ మొత్తాన్ని నిర్ణయించినట్లు గోయల్ తెలిపారు. ఈ రూపంలో వచ్చే ఆదాయాన్ని ఎటర్నల్ ఫౌండేషన్‌కు అందజేస్తామని, అంబులెన్స్ సేవల విస్తరణకు వినియోగిస్తామని చెప్పారు.

అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు.. కలిసిరానున్న ఎన్నికల ఫలితాలు!



అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలన్న భారత్ తొందర తగ్గిందని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తాజా నివేదిక వెల్లడించింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు కాంగ్రెస్‌పై పూర్తి ఆధిపత్యం కోల్పోవడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ కొంత తగ్గిందని విశ్లేషించింది. దీంతో భారత్‌పై సుంకాల విషయంలో ఆకస్మిక ఒత్తిళ్లు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమని తెలిపింది.అమెరికా గతంలో ప్రకటించిన 18 శాతం సుంకాల విధానం అమల్లోకి రాలేదు. ప్రస్తుతం భారత వస్తువులపై 10 శాతం సెక్షన్ 301 సుంకం మాత్రమే అమలవుతోందని నివేదిక వివరించింది. అంతేకాకుండా, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) ద్వారా ట్రంప్‌కు ఉన్న ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం కూడా తగ్గిందని పేర్కొంది. ఇకపై అదనపు సుంకాలు విధించాలంటే సెక్షన్ 301, 232 కింద విచారణలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో భారత్‌కు అకస్మాత్తుగా సుంకాల షాక్ తగిలే ప్రమాదం తగ్గుతుందని అంచనా వేసింది.అయితే వాణిజ్య రంగంలో అనిశ్చితి పూర్తిగా తొలగిపోలేదని నివేదిక హెచ్చరించింది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలపై సెక్షన్ 232 కింద అదనపు సుంకాలు విధించే ప్రమాదం ఉందని పేర్కొంది. రష్యా, ఇరాన్‌తో దౌత్య సంబంధాల్లో ప్రతికూల పరిణామాలు ఎదురైతే.. భారత్ చమురు దిగుమతులపై మళ్లీ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 2028 ఎన్నికలకు ముందు వినియోగదారులకు ధరల ఉపశమనం కల్పించాల్సిన రాజకీయ అవసరం ట్రంప్‌పై ఉంటుందని విశ్లేషించింది. మరోవైపు అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం భారత్‌కు ఊరటనిస్తోంది. అక్టోబర్ 2026లో నమోదైన గరిష్ఠ స్థాయిలతో పోలిస్తే బ్రెంట్ క్రూడ్ ధర 19 శాతం తగ్గి బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భారత్ చమురు దిగుమతుల బిల్లు 24 శాతం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరల తగ్గుదల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించనుంది.

బాబర్ ఆజంతో ఇబ్బంది లేదు అతడి అభిమానులే విషపూరితం: అజామ్ ఖాన్

స్పోర్ట్స్

పాకిస్థాన్ వికెట్ కీపర్ బ్యాటర్ అజామ్ ఖాన్, తమ దేశ క్రికెట్ అభిమానుల ప్రవర్తనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. సోషల్ మీడియాలో తనకు ఎదురైన దారుణమైన బెదిరింపుల గురించి బయట పెడుతూ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా స్టార్ ఆటగాడు బాబర్ ఆజం అభిమానుల నుంచి తనకు ప్రాణహాని స్థాయిలో సందేశాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇటీవల ఓ క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడిన అజామ్ ఖాన్, ఐర్లాండ్‌తో జరిగిన ఒక అంతర్జాతీయ మ్యాచ్ సందర్భంగా జరిగిన సంఘటనను గుర్తుచేసుకున్నాడు. “ఆ మ్యాచ్‌లో నేను, బాబర్ ఆజం బ్యాటింగ్ చేస్తున్నాం. అతను అప్పటికే 75 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. జట్టు గెలవడానికి 40 పరుగులు అవసరం. ఆ సమయంలో నా ఇన్‌స్టాగ్రామ్ ఫోటో కింద ఒక వ్యక్తి కామెంట్ చేశాడు. ‘ఒకవేళ నువ్వు బాబర్ సెంచరీని అడ్డుకుంటే, మీ అమ్మ చనిపోతుంది, మీ నాన్నకు క్యాన్సర్ వస్తుంది’ అని అందులో రాశాడు. ఇలాంటి మాటలు అనాల్సిన అవసరం ఏంటి?” అని అజామ్ ఖాన్ ఆవేదన చెందాడు. “మా క్రికెటర్లకు చదువుకోని అభిమానులు ఉన్నారు. బాబర్ తో, బాబర్ ఆటతో ఎలాంటి ఇబ్బంది లేదు. కానీ అతని ఫ్యాన్‌బేస్ చాలా విషపూరితమైనది” అని ఘాటుగా విమర్శించాడు. ఇదే సమయంలో, 2024 టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ వైఫల్యానికి తన ఫిట్‌నెస్‌ను కారణంగా చూపుతూ విమర్శించడం పట్ల కూడా అజామ్ ఖాన్ మండిపడ్డాడు. “2024 ప్రపంచకప్‌లో జరిగిన ప్రతిదానికీ నన్నే నిందించారు. నేను ఆడింది ఒక్క మ్యాచే, ఎదుర్కొన్నది ఒక్క బంతే.



ఐపీఎల్ ట్రేడింగ్: సీఎస్‌కే, ఎస్‌ఆర్‌హెచ్ మధ్య మెగా డీల్.. సగం ధరకే లివింగ్‌స్టోన్ చెన్నై గూటికి!



ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండోలో ఒక భారీ ఒప్పందం కుదిరింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఫ్రాంచైజీల మధ్య పలువురు కీలక ఆటగాళ్లు చేతులు మారారు. ఈ మెగా ట్రేడ్‌లో భాగంగా, ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్, ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ చెన్నై జట్టులోకి రాగా, భారత లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ఖలీల్ అహ్మద్, ఆసీస్ పేసర్ నాథన్ ఎల్లిస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ గూటికి చేరారు.ఈ ఒప్పందంలో అత్యంత కీలకమైన అంశం లివింగ్‌స్టోన్ బదిలీ. గతంలో ఎస్‌ఆర్‌హెచ్ అతడిని రూ.13 కోట్లకు కొనుగోలు చేయగా, ఇప్పుడు చెన్నై సగాని కన్నా తక్కువ ధరకు, అంటే కేవలం రూ.6 కోట్లకు సొంతం చేసుకుంది. ఐపీఎల్ 2026 సీజన్‌లో లివింగ్‌స్టోన్ కేవలం రెండు మ్యాచ్‌లే ఆడి 15 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. ఇక, గాయం కారణంగా గత సీజన్‌కు దూరమైన జాక్ ఎడ్వర్డ్స్‌ను సీఎస్‌కే అతని ప్రస్తుత ఫీజు రూ.3 కోట్లతో జట్టులోకి తీసుకుంది. ఈ ఇద్దరు ఓవర్సీస్ ఆల్‌రౌండర్ల చేరికతో చెన్నై జట్టు సమతూకం పెంచుకుంది. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ పేస్ బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేసుకుంది. గతంలో 2018 నుంచి 2021 వరకు ఎస్‌ఆర్‌హెచ్‌కే ప్రాతినిధ్యం వహించిన ఖలీల్ అహ్మద్, తన ప్రస్తుత ఫీజు రూ.4.8 కోట్లతో తిరిగి సొంత జట్టులోకి వచ్చాడు. ఐపీఎల్ 2025లో సీఎస్‌కే తరఫున 14 మ్యాచ్‌ల్లో 15 వికెట్లు తీసిన ఖలీల్, 2026లో గాయం కారణంగా ఐదు మ్యాచ్‌లకే పరిమితమయ్యాడు. డెత్ ఓవర్ల స్పెషలిస్ట్‌గా పేరున్న నాథన్ ఎల్లిస్ రూ.2 కోట్ల ఫీజుతో హైదరాబాద్ జట్టులోకి చేరాడు. అతను కూడా గత సీజన్‌లో గాయం కారణంగా ఆడలేదు.

ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో రిటైర్.. 23 ఏళ్ల ప్రస్థానానికి ముగింపు




ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో సంచలన నిర్ణయం తీసుకున్నాడు. పోర్చుగల్ జాతీయ జట్టు తరఫున తన అంతర్జాతీయ కెరీర్‌కు ముగింపు పలుకుతున్నట్లు ప్రకటించాడు. 23 ఏళ్ల పాటు సాగిన ప్రస్థానానికి వీడ్కోలు చెబుతూ సోషల్ మీడియాలో భావోద్వేగ వీడియోను పంచుకున్నాడు. పోర్చుగల్ తరఫున అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా, అత్యధిక గోల్స్ చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డులు సృష్టించిన 41 ఏళ్ల రొనాల్డో.. ఇకపై జాతీయ జట్టు తరఫున మైదానంలో కనిపించడు. తనకు ఎంతో ప్రత్యేకమైన 7వ నంబర్ జెర్సీని తర్వాతి తరం ఆటగాడికి అందించనున్నట్లు వెల్లడించాడు. “జాతీయ జట్టు తరఫున మైదానంలో నా ప్రయాణం నేటితో ముగుస్తోంది. నేను సాగించిన ప్రస్థానం పట్ల గర్వంగా ఉంది. పోర్చుగల్ కోసం నా శక్తినంతా ధారపోశాననే సంతృప్తితో వీడ్కోలు చెబుతున్నా” అని రొనాల్డో తన సందేశంలో పేర్కొన్నాడు. అభిమానులు, కుటుంబ సభ్యులు, తనతో కలిసి ఆడిన సహచరులకు కృతజ్ఞతలు తెలిపాడు. 7వ నంబర్ జెర్సీ ఇక మరొకరి సొంతమైనా..

దానిని ధరించిన గర్వం తనకు ఎప్పటికీ

రజనీకాంత్ పుట్టినరోజు.. నెల రోజుల పాటు వేడుకలు జరపనున్న లారెన్స్

ప్రముఖ కొరియాగ్రాఫర్, నటుడు, దర్శకుడు, నిర్మాత రాఘవ లారెన్స్, సూపర్ స్టార్ రజినీకాంత్‌పై తనకున్న వీరాభిమానాన్ని మరోసారి వినూత్నంగా చాటుకున్నారు. ఈ ఏడాది తలైవా పుట్టినరోజును ఒక్కరోజు కాదు, ఏకంగా నెల రోజుల పాటు ఘనంగా జరపనున్నట్లు ప్రకటించారు. నవంబర్ 12 నుంచి రజినీకాంత్ 76వ పుట్టినరోజైన డిసెంబర్ 12 వరకు ఈ వేడుకలు కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ విషయాన్ని గురువారం తన సోషల్ మీడియా ఖాతాల ద్వారా లారెన్స్ వెల్లడించారు. "ఒక నెల. ఒకే వేడుక. ఒకే తలైవా!" అంటూ తన పోస్ట్‌ను ప్రారంభించారు. "75 ఏళ్ల వయసులో తలైవా ఇండస్ట్రీ హిట్ ఇవ్వడం చూసి ఒక అభిమానిగా నేను ఎంతో గర్వపడుతున్నాను. ఆయన 76వ పుట్టినరోజును, ఈ చారిత్రక విజయాన్ని కలిపి సెలబ్రేట్ చేయాలనుకుంటున్నాను. అందుకే నవంబర్ 12 నుంచి డిసెంబర్ 12 వరకు ఈ వేడుకలు నిర్వహిస్తాం" అని లారెన్స్ పేర్కొన్నారు.

ఈ వేడుకలకు రజినీకాంత్‌ను స్వయంగా ఆహ్వానించి, ఆయన ముందే నిర్వహించాలని తన



కోరిక అని లారెన్స్ తెలిపారు. "కానీ, ఆయన వినయం, నిరాడంబరత నాకు తెలుసు. తన కోసం పెద్ద వేడుకలు జరుపుకోవడాన్ని ఆయన ఇష్టపడరు. అందుకే అభిమానులమైన మేమే ఆయనపై ఉన్న అపారమైన ప్రేమ, గౌరవంతో ఈ వేడుకలను మా పద్ధతిలో జరుపుతున్నాం" అని వివరించారు. ఈ చొరవ పూర్తిగా రజినీకాంత్‌పై తనకున్న ప్రేమతోనే తీసుకున్నానని లారెన్స్ స్పష్టం చేశారు. "చిన్నప్పటి నుంచి ఆయన్ను ఆరాధిస్తున్నాను. ఆయనే నాకు జీవితాన్ని ఇచ్చారు. ఈ పరిశ్రమలో నేను ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి కారణం తలైవాయే. ఆయన లాంటి మరో స్టార్ రాలేరు. ఆయన ప్రయాణం, పుట్టినరోజు ఘనంగా జరుపుకోవాలి" అని అన్నారు. ఈ వేడుకలను ఎలా ప్రత్యేకంగా జరపబోతున్నామో త్వరలోనే ప్రకటిస్తానని తెలిపారు. ఈ ఏడాది తలైవా అభిమానులందరికీ చిరస్మరణీయంగా నిలిచిపోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

'రామాయణం - పార్ట్ 1' (మూవీ రివ్యూ)

ఆది కావ్యమైన 'రామాయణం' ఇంతకుముందు అనేక మార్లు వెండితెరపైకి వచ్చింది. సాంకేతిక పరంగా ఎప్పటికప్పుడు కొత్తదనాన్ని సంతరించుకుంటూ అభిమానులను అలరిస్తోంది. అలాంటి ఈ సినిమా ఈ సారి రణ్ బీర్ కపూర్ - సాయిపల్లవి - యశ్ ప్రధాన పాత్రలుగా నిర్మితమైంది. భారీ బడ్జెట్ లో నితేశ్ తివారీ రూపొందించిన ఈ సినిమా, ఈ రోజునే థియేటర్లకు వచ్చింది. 'పార్ట్ 1'గా వచ్చిన ఈ 'రామాయణం' ఏ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకుందనేది చూద్దాం. అనాదిగా దేవతలకు .. దానవులకు మధ్య యుద్ధం జరుగుతూనే ఉంటుంది. ఎప్పటికప్పుడు దేవతలదే పై చేయి అవుతూ ఉంటుంది. ఈ విష యంపై రావణుడి తల్లి 'కైకసి' అసంతృప్తిగా ఉంటుంది. దేవతలను జయించే శక్తిని సాధించమని రావణుడిని ప్రోత్సహిస్తుంది. కఠోర తపస్సుతో బ్రహ్మదేవుడి సాక్షాత్కారాన్ని పొందిన రావణుడు, అనేక వరాలను పొందుతాడు. కుభేరుడిని జయించి అతని రాజ్యాన్ని ఆక్రమిస్తాడు. 'మండోదరి'తో కలిసి ఆనందకరమైన జీవితాన్ని అనుభవిస్తూ ఉంటాడు. 'అయోధ్య'ను దశరథ మహారాజు పరిపాలి స్తుంటాడు. ఆయన ముగ్గురు భార్యలకు నలుగురు పుత్రులు కలుగుతారు. వారే శ్రీరాముడు .. లక్ష్మణుడు .. భరతుడు .. శత్రుఘ్నుడు. విశ్వామిత్రుడి వెంటవెళ్లి సుబాహుడిని .. తాటకిని వధించిన రామచంద్రుడు, జనకుడి కూతురైన సీతాదే విని స్వయంవరం ద్వారా వివాహమాడతాడు. అయోధ్య నగరానికి తిరిగి వచ్చాక శ్రీరాముడు పట్టాభిషేకం జరిపించడానికి దశరథుడు సన్నాహాలు మొదల ుపెడతాడు. అయితే గతంలో కైకేయికి ఇచ్చిన వరాల కారణంగా రాముడిని అడవులకు పంపించవలసి వస్తుంది. 'పంచవటి'లో సీతారాముల కోసం లక్ష్మణుడు 'పర్ణశాల'ను నిర్మిస్తాడు. అటుగా వచ్చిన శూర్పణఖ, రామచంద్రుడి పట్ల మనసు పారేసుకోగా, లక్ష్మణుడు ఆమె ముక్కు కోసి పంపిస్తాడు. జరిగిన సంఘటనను తనవారితో చెప్పుకుని శూర్పణఖ కన్నీళ్ల పర్యంతమవుతుంది. తనకి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవల సిందేనని పట్టుబడుతోంది. అప్పుడు అసుర సోదరులు ఏం చేస్తారు? పర్యవసా నంగా చోటుచేసుకునే సన్నివేశాలు ఎలాంటివి? అనేది కథ. 'రామాయణం' చాలామందికి తెలిసిన ఇతిహాసమే. అయితే ఎలా చిత్రీకరించారు? ఎవరు ఎలా చేశారు? దృశ్య కావ్యంగా రామాయణం ఎలా అనిపిస్తుంది? అనే ఒక కుతూహలం సహజంగానే తలెత్తుతూ ఉంటుంది. 'ఆది పురుష్' తరువాత చాలా తక్కువ గ్యాప్ లోనే ఇంత భారీ బడ్జెట్ లో రామాయణం తెరకెక్కడం అందరిలో మరింత ఆసక్తి పెరగడానికి కారణమైంది. ఆ సినిమా అనేక విమర్శలను ఎదుర్కోగా, ఈ సినిమా పరిస్థితి ఏమిటా అనేది అందరిలో కుతూహలాన్ని పెంచింది. ఒక వైపున రావణుడు తపస్సుతో తన బలాన్ని పెంచుకోవడం .. మరోవైపున శ్రీరాముడు అస్త్రశస్త్రాలను ప్రయోగించడంలో ఆరితేరడం .. విశ్వామిత్రుడి యాగ రక్షణ .. సీతాదేవి స్వయంవరం .. పట్టాభిషేకానికి దూరమై అడవుల బాటపట్టడం .. శూర్పణఖని అవమానించడం .. ప్రతీకారంగా రంగంలోకి దిగిన రావణుడు సీతను అపహరించడం .. ఆమె జాడ తెలుసుకోవడానికి రామలక్ష్మణులు బయ ల్దేరడం .. ఇలా ఒక ఆర్డర్ లోనే ఈ కథ ముందుకు వెళుతుంది. ఒక వైపున దేవతలపై రావణుడు చేసే దండయాత్రలు ..



మరో వైపున అసుర సంహారం చేస్తూ రాముడు సాగించే ప్రయాణంతో .. తెరపై చకచకా సన్నివేశాలు కదులుతూ ఉంటాయి. పోరాట సన్నివేశాలు .. అద్భుతమైన గ్రాఫిక్స్ తో కళ్లను కట్టిపడేస్తుంటాయి. అటు లంకానగరం ఇటు అయోధ్య .. ఈ రెండు నగరాల నేపథ్యంలో జరిగే సంఘటనలు ఆడియన్స్ ను అలరిస్తూ వెళు తుంటాయి. రావణుడి తల్లి 'కైకసి' (శోభన) పాత్రతో .. ఆమెకి సంబంధించిన పోరాట దృశ్యాలతో ఈ కథ మొదలు కావడం కొత్తగా అనిపిస్తుంది. రామాయణం నేపథ్యంలో వచ్చిన చాలా సినిమాలు 'కైకసి' పాత్రను టచ్ చేయలేదు. కానీ ఈ సినిమాలో ఆమె పాత్రకి ప్రాధాన్యతనివ్వడం కొత్తగా అనిపిస్తుంది. అలాగే శూర్పణఖ భర్త 'విద్యుజ్జిహ్వుడు' పాత్రను గురించి కూడా ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. కానీ పరోక్షంగా ఈ పాత్ర కారణంగానే సీతాపహరణం జరిగిం దనేది చూపించడం బాగుంది.

ఇక ఈ సినిమాలో రెండు అంశాలు కాస్త వింత గా అనిపిస్తాయి. అవేంటంటే .. అసుర సైన్యం వెంటాడుతుంటే సీతాదేవి పరిగెత్తడం. రామలక్ష్మణులు తమ ఆయుధాలను ప్రయోగించే సమయం తీసుకోవడానికి పరిగెడుతూ ఉంటే, వాళ్లతో పాటు సీతాదేవి పరిగెత్తడం కాస్త ఇబ్బందిగా అనిపిస్తుంది. అలాగే సీతాదేవి కూడా ఖడ్గాన్ని చేతబట్టి పోరాటాలు చేయడం జీర్ణించుకోలేని విషయంగానే కనిపిస్తుంది. ఖడ్గ మృగాలను .. సింహా లను వాహనాలుగా ఉపయోగించడం కూడా ఈ కొత్తదనంలోని భాగంగానే మనం భావించవలసి ఉంటుంది. ఇక అటు లంకానగరం .. ఇటు అయోధ్య .. ఈ మధ్యలో మిథిలా .. ఇలా ఆయా నగరాలకు సంబంధించిన విజువల్స్ ను గొప్పగా క్రియేట్ చేశారు. రాజభవనాలు .. కాస్ట్యూమ్స్ .. రథాలను .. ఆయు ధాలను .. ఆభరణాలను .. పుష్పక విమానాన్ని డిజైన్ చేసిన తీరు గొప్పగా అనిపిస్తుంది.

సీతాదేవిని అపహరించుకుని వెళ్లడానికి రావణుడు పుష్పక విమానంలో రావడం .. తిరిగి వెళుతున్న రావణుడిని అడ్డుకోవడానికి జటాయువు ప్రయత్నించడం .. శ్రీరాముడు అసురులను కట్టడి చేయడానికి సుడిగాలిని సృష్టించడం వంటి దృశ్యాలు ఈ సినిమాకి హైలైట్ నిలుస్తాయని చెప్పాలి. శ్రీరాముడు నీలమేఘ శ్యాముడు అని అంటారు. అందుకు తగినట్టు గానే ఇంతవరకూ రాముడిని నీలం వర్ణంతో చూపిస్తూ వచ్చారు.

అందుకు భిన్నంగా ఈ సినిమాలో ఆయనను సాధారణంగానే చూపించడం ఆశ్చర్యం రుస్తుంది. ఇక ఇటు పురుష పాత్రలు .. అటు స్త్రీ పాత్రలకు సంబంధించి నుదుటున దిద్దే తిలక ముద్రలను సరిగ్గా డిజైన్ చేసుకోకపోవడం కనిపిస్తుంది. శ్రీరాముడిగా రణ్ బీర్ కపూర్ ..

అప్పుడే ఓటీటీలోకి వచ్చేస్తున్న 'జైలర్ 2' స్ట్రీమింగ్ ఎక్కడంటే?



సూపర్‌స్టార్ రజనీకాంత్ అభిమానులకు శుభవార్త. థియేటర్లలో సందడి చేసిన 'జైలర్ 2' త్వరలో ఓటీటీలోకి రానుంది. విడుదలైన నెలరోజుల్లోపే డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. నవంబరు 12 నుంచి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని సదరు ఓటీటీ సంస్థ అధికారికంగా ప్రకటించింది. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అక్టో రు 15న దసరా కానుకగా పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. రజనీకాంత్ తనదైన స్టైల్, నెల్సన్ మార్క్ టేకింగ్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో బాక్సా ఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, హిందీ, మలయాళ భాషల్లో నూ ఈ సినిమా అందుబాటులోకి రానుంది. 'టైగర్ ముత్తువేల్ పాండియన్ తిరిగి వస్తున్నాడు. రీలోడెడ్ నవంబరు 12న జైలర్ 2 అమెజాన్ ప్రైమ్‌లో' అంటూ ప్రైమ్ వీడియో పోస్టర్‌ను విడుదల చేసింది. ఎస్.జే. సూర్య, మిథున్ చక్రవర్తి, సూరజ్ వెంజర మూడి, విద్యాబాలన్ కీలక పాత్రల్లో నటించారు. శివరాజ్‌కుమార్, మోహన్ లాల్, జాకీ ష్రాఫ్‌లతో పాటు హృతిక్ రోషన్ అతిథి పాత్రల్లో కనిపించారు. బాక్సాఫీస్ వద్ద 'జైలర్ 2' భారీ వసూళ్లు సాధిం చింది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా రూ.800 కోట్లకు పైగా రాబట్టింది. భారత్‌లో రూ.541.65 కోట్ల గ్రాస్, విదేశాల్లో రూ.275.25 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు కథనంలో పేర్కొన్నారు. అత్యధిక వసూళ్లు సాధిం చిన తమిళ చిత్రంగా నిలిచినట్లు ట్రేడ్ వర్గాలు చెబు తున్నాయి. ఓటీటీలో ఈ సినిమా అన్‌కట్ వెర్షన్ కూడా అందుబాటులోకి వస్తుందనే ప్రచారం కోలీవుడ్‌లో జరుగుతోంది.

11 ఏళ్ల తర్వాత పాడినా చిక్కులే 'మాతృభూమి' పాటతో ఇరుక్కున్న సల్మాన్

బాలీవుడ్ సూపర్‌స్టార్ సల్మాన్ ఖాన్ తన తాజా చిత్రం 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' కోసం పాడిన పాట తీవ్ర వివాదానికి దారితీసింది. దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో 'తేరీ సెక్సీ బ్యూటీ' అంటూ సాగే పాట ఉండటంపై సోషల్ మీడియాలో తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపు 11 ఏళ్ల తర్వాత సల్మాన్ గాయకుడిగా మారడం వార్తల్లో నిలిచినప్పటికీ, పాట సాహిత్యం మాత్రం నెటిజన్లకు ఆగ్రహం తెప్పించింది. నవంబర్ 4న విడుదలైన ఈ పాటలో సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ నటించారు. ముస్కాన్‌తో కలిసి సల్మాన్ ఈ గీతాన్ని ఆలపించారు. అయితే, 2020లో గల్వాన్ లోయలో భారత సైనికుల త్యాగా ల ఆధారంగా తెరకెక్కిన సినిమాలో ఇలాంటి పాట పెట్టడంపై చాలామంది అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. "తేరీ సెక్సీ బ్యూటీ కా ఫ్యాన్ బన్ గయా హూ, మై దో పెగ్ పీకే ఏరోప్లేన్ బన్ గయా హూ" (నీ సెక్సీ అందానికి అభిమానినయ్యాను, రెండు పెగ్గులు తాగి విమానంలా మారిపోయాను) వంటి సాహిత్యంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ పాట విడుదలైన వెంటనే 'ఎక్స్' వేదికగా నెటిజన్లు సల్మాన్‌పై విరుచుకుపడ్డారు. "కల్నల్ సంతోష్ బాబు సహా 20 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయిన గల్వాన్ ఘటన ఆధారంగా తీస్తున్న సినిమాలో ఇంత అశ్లీలమైన పాట ఎలా పెడతారు? అమరవీరులంటే కనీస గౌరవం లేదా?" అని ఒక యూజర్ ప్రశ్నించారు. "ఒక జాతీయ హీరో పాత్రను ఏం చేశారు? అసలు దేశభక్తి సినిమాలో ఇలాంటి పాట అవసరమా?" అని మరో నెటిజన్ మండిపడ్డారు. విమర్శలు అక్కడితో ఆగలేదు. "మీరు 2016 కు ముందులా సరిగ్గా పనిచేయలేకపోతే, దయచేసి రిటైర్ అవ్వండి.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai